జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



కృష్ణ బుధవారం 25 మార్చి 2026 సంపుటి : 01 సంచిక : 61 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# నిప్పుపై నిగ్గు తేల్చండి



- అమరావతిలో జరుగుతున్న వరుస అగ్నిప్రమాదాలపై కారణాలు వెలికి తీయండి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి**

రాజధాని అమరావతిలో నిప్పుపై నిగ్గు తేల్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాద ఘటనలు నిజంగా ప్రమాదాలా, లేక దాని వెనుక కుట్ర కోణం ఉందా అనేది వెలికి తీయాలని సిఎం ఆదేశించారు. వరుస ఘటనలు, అవి జరుగుతున్న తీరు చూస్తుంటే కుట్ర కోణం ఉందనే అనుమానం వస్తోందని... ఆ దిశగా మరింత లోతుగా అన్నికోణాల్లోనూ విచారణ జరపాలని - మిగతా3లో



## అందుకే సీట్ల కోసం రాజీపడ్డా

- ఈసారి అవకాశాలు పెరుగుతాయి: పవన్ కల్యాణ్
- జనసేన ప్రజాప్రతినిధులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ
- సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపై సమావేశంలో చర్చ
- పునర్విభజన వల్ల అవకాశాలు మరింత పెరుగుతాయని వెల్లడి

## ఏపీ పర్యాటక ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్

విశాఖలో రూ. 100 కోట్లతో అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్, రిసార్ట్

సమీక్షలో మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి**

రాష్ట్ర పర్యాటక రంగం ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివద్ధికి కీలకమైన 'గ్రోత్ ఇంజిన్'గా మారుతోం దని, ఈ రంగంపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న సమీక్షా సమావేశం నేపథ్యంలో మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి దుర్గేష్ తన ఛాంబర్ లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా రాబోయే 15 ఏళ్లకు ఏపీటీడీసీ ఆర్థిక - మిగతా3లో



## మళ్లీ జేడీయూ చీఫ్‌గా నీతీశ్ కుమార్ ఎన్నిక

- వరుసగా నాలుగోసారి పార్టీ చీఫ్ పదవి
- 20 ఏళ్ల సీఎం పదవికి త్వరలోనే నీతీశ్ వీడ్కోలు
- ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం

2

# అసెంబ్లీల్లో మాటల యుద్ధం

- కేంద్రం నిధులపై సభలో బీజేపీ, కాంగ్రెస్ మాటల యుద్ధం
- బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో వాదనలు
- బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు సీతక్క కౌంటర్



**హైదరాబాద్**

అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం సాగింది. బడ్జెట్?పై చర్చ సమయంలో ఆరు గ్యారంటీల అమలు, వికలాంగులు వితంతుల పెన్షన్? పెంపు విషయంలో మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రప్రభుత్వాన్ని మంత్రులు బద్నాం చేస్తున్నారని, రాష్ట్రానికి కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో దానిపై చర్చకు సిద్ధమంటూ సవాల్? చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి సరికాదని విమర్శించారు. వెంటనే స్పందించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న బీజేపీ గత పది సంవత్సరాలుగా వికలాంగులు, - మిగతా3లో



## విజయవాడకు మూడు గంటల్లో చేరే విధంగా రహదారి నిర్మాణం

- ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని అసెంబ్లీలో కోమటిరెడ్డి ప్రకటన

**హైదరాబాద్**

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. విజయవాడ రహదారి ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తరువాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై ప్రశ్నించారు. అనేక కళాశాలలు - మిగతా3లో



## మనది మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయింది

- అదో యూనివర్సల్ జోక్
- ప్రధాని మోదీపై మండిపడ్డ రాహుల్
- కొవిడ్ సమయంలో జరిగిన విషాదాలు మర్చిపోయారని ఎద్దేవా



## ఒకే దేశం, ఒకే చట్టం

- గుజరాత్‌లో యూనిఫాం సివిల్ కోడ్‌కు ఆమోదం
- గుజరాత్‌లో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) బిల్లు ప్రవేశపెట్టిన సీఎం భూపేంద్ర పటేల్
- ఆమోదం తెలిపిన గుజరాత్ శాసనసభ గుజరాత్ శాసనసభ ఏకీకృత పౌర స్మృతి బిల్లు, 2026ను ఆమోదించింది.



## ఆలాంటి తప్పు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అనుకోను

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- డిలిమిటేషన్ అనేది ఎప్పుడో జరగాలి.. ఇప్పటికే ఆలస్యమైంది
- ఏపీ విభజన చట్టంలోనే నియోజకవర్గ పునర్విభజన హామీ ఉంది

## పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నాం

- సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి
- పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై రాజ్యసభలో ప్రధాని ప్రకటన
- యుద్ధం వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు
- పశ్చిమాసియా యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత వరకు తక్కువ ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు



# అసెంబ్లీల్లో మాటల యుద్ధం

-మొదటిపేజీ తరువాయి

వితంతుల పెన్షన్లు పెంచలేదని ఎదురుదాడికి దిగిన సీతక్క, కేంద్రం చేసిన నల్ల చట్టాలపై రాహుల్ గాంధీ పోరాటంతో వెనక్కి తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 16 లక్షల కోట్ల బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారు కానీ, రైతు రుణమాఫీ చేయలేదని సీతక్క విమర్శలు గుప్పించారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కానీ తాము రూ.58 వేల కోట్ల బ్యాంకింగ్ రుణాలు ఇచ్చామని మంత్రి వివరించారు. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం నిధులు అధికంగా వెచ్చిస్తున్నామని వెల్లడించారు. కేంద్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు రాష్ట్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని సూటిగా ప్రశ్నించారు.

"కేంద్ర బడ్జెట్‌లో కనీసం ఏం ఇచ్చారు ఈ విషయం చెప్పండి. తాజాగా ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్?లో రాష్ట్రానికి ఏం ఇచ్చారు. అదే విధంగా ఒక్క జాతీయ హోదా కూడా ఈ పన్నెండు ఏళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు. విభజన హామీలకు సంబంధించి కానీ, 2014 నుంచి ఉన్న బకాయిలు ఇప్పటి వరకు ఇవ్వలేదు. దీనిపై వారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది"

**ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదు**



తాము ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్, నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని మంత్రి వివరించారు. బీజేపీ నేతల ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్? ఇస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. విదేశాల నుంచి నల్లధనం తెచ్చి అందరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని, లీటర్ పెట్రోల్ రూ.50కే ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే ధరలను ఇష్టారాజ్యంగా పెంచారని మండిపడ్డారు. తెలంగాణ నుంచి పన్నులు కావాలి కానీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు పట్టవా అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలను ప్రారంభించారని వివరించారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తామని సంకల్పంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అయినా కూడా ఎగతాళి చేయడం మీకే చెల్లిందని ఎద్దేవా చేశారు.

**బీజేపీ ఎమ్మెల్యేలకు మంత్రి వాకిటి శ్రీహరి కౌంటర్**

అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలకు మంత్రి వాకిటి శ్రీహరి గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రపంచ దేశాలు మోకరిల్లి మహాత్మాగాంధీకి దండం పెడుతున్నాయని, అంతటి గొప్ప వ్యక్తి గాంధీజీని చంపిన గాడ్సేను పొగిడితే ఏట్లా? అని ప్రశ్నించారు. గాంధీజీని చంపిన గాడ్సే గొప్పవాడు ఎలా అవుతాడో బీజేపీ నేతలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్‌ను నిషేధించన సర్దార్ వల్లభాయి పటేల్ గురించి బీజేపీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ విమర్శించారు.

# నిప్పుపై నిగ్గు తేల్చండి

-మొదటిపేజీ తరువాయి

సిఎం చంద్రబాబు ఆదేశించారు. గతంలో జరిగిన కొన్ని ఘటనలు... ఇప్పుడు రాజధాని ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాలను దష్టిలో పెట్టుకుని కుట్ర కోణం ఉందా అనే విషయం కూడా విశ్లేషించి వాస్తవాలు బయటకు తీయాలన్నారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద నిర్మాణ సంస్థకు చెందిన పైపులు గత రాత్రి దగ్ధం అయిన ఘటనపై సచివాలయంలోని తన చాంబర్‌లో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ కుమార్ లడ్హాలతో సిఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమద ఘటన గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏ సమయంలో ప్రమాదం జరిగింది... ఎన్నింటికి అగ్నిప్రమాదంపై ఫైరింజన్‌కు కాల్ వచ్చింది అనే విషయాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. ప్రమాద స్థలంలో అంత త్వరగా మంటలు వ్యాపించడానికి కారణాలు ఏంటని అడిగి తెలుసుకున్నారు. ఫోరెన్సిక్ ఎవిడెన్స్ ద్వారా ఘటనకు కారణాలను కనిపెట్టాలని సిఎం సూచించారు. రాజధానిలో పెద్దఎత్తున నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కోట్ల విలువైన సామగ్రి రాజధాని ప్రాంతంలో నిల్వచేసి పెట్టారు. పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి... ఇలాంటి సమయంలో జరుగుతున్న ఘటన వల్ల అనవసరమైన అడ్డంకులు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో పటిష్ఠ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజధాని ప్రాంతంలో, పనులు జరుగతున్న దగ్గర అదనపు పెట్రోలింగ్ నిర్వహించాలి. ప్రతి నిర్మాణ సంస్థ



తమ సామగ్రి నిల్వ చేసుకునే యార్డులో సిసి కెమేరాలు తప్పక ఏర్పాటు చేయాలి. అదే విధంగా సామగ్రి నిల్వ కేంద్రాల వద్ద వ్యక్తిగత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి. డ్రోన్ కెమేరాలు ద్వారా ఆయా ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షించాలి. తమ సామగ్రి ఉన్న యార్డుల వద్ద తగిన భద్రత ఏర్పాటు చేసుకోవడంతో పాటు, భద్రతా చర్యలు చేపట్టడంపై కూడా నిర్మాణ సంస్థలు దష్టి పెట్టాలి. అలాగే అనుమానితుల కదలికలపై నిఘా పెట్టాలి. వారి రాకపోకలను కూడా గమనించాలి. అనుమానితులు ఉంటే ప్రశ్నించాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. వరుస ఘటనలో అలజడి సష్టించాలని ఎవరైనా ప్రయత్నిస్తున్నట్టు తేలితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించ వద్దని... కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.

# ఏపీ పర్యాటక ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో సీఎంతో జరిగిన మీటింగ్ వివరాలు, దిశానిర్దేశం చేసిన అంశాలు, నూతన పెట్టుబడులు, హోటల్స్, హాస్పిటాలిటీ, ఎస్ఐపీబీ లో ఆమోదం పొందిన ప్రాజెక్టు వివరాలు,హోమ్‌స్టేల పురోగతి, కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి, పర్యాటక ప్రాంతాలకు కల్పిస్తున్న ప్రచారంపై చర్చించారు. గోదావరి పుష్కరాల లోపే 'అఖండ గోదావరి' ప్రాజెక్టును పూర్తి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. పర్యాటకుల సంఖ్యను పెంచేలా వినూత్న నిర్ణయాలు తీసుకోవాలని, బాధ్యతాయుత పర్యాటకానికి పెద్దపీట వేయాలని, క్రియేటివ్ ఎకానమీ డెవలప్ మెంట్ దిశగా చర్యలుండాలని అధికారులకు మంత్రి దుర్గేష్ దిశానిర్దేశం చేశారు. సమీక్షా సమావేశంకు ముందు ఇటీవల ముంబయిలో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పో--2026 వేదికగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిన నేపథ్యంలో సంబంధిత ప్రతినిధులు రామ్ ప్రకాష్ మహేశ్వరీ, అంకుర్ మహేశ్వరిలు మంత్రి దుర్గేష్ ను ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ అధికారులతో కలిసి విశాఖ వీఎంఆర్డీఏ పరిధిలో దాదాపు రూ.100 కోట్లతో ఏర్పాటు చేయబోయే అత్యాధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్ మరియు రిసార్ట్ కు అనువైన స్థలాలు గుర్తించామని మంత్రికి వారు వివరించారు. అనతి కాలంలోనే తమకు పర్యాటక శాఖ అధికారులు అందించిన మార్గదర్శకత్వంపై వారు సంతప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక రంగంపై ప్రత్యేక దష్టి వహించారని, త్వరితగతిన అనుమతులు మంజూరు చేసేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధమని మంత్రి దుర్గేష్ కు వారికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతత్వంలోని 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'లో భాగంగా వినోద రంగాన్ని రాష్ట్ర పర్యాటక వద్ధికి ప్రధాన చిహ్నంగా మలిచే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, పర్యాటక శాఖ ఈడీలు పద్మావతి, శేషగిరిరావు, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పద్మా రాణి సీలా, ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ సత్యప్రభ, పర్యాటక శాఖ అధికారులు లెజ్వంతి, నాంచారయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అందుకే సీట్ల కోసం రాజీపడ్డా

నియోజకవర్గాల పునర్విభజనతో జనసేనకు అవకాశాలు మరింతగా పెరుగుతాయని జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు. అలానే నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించారు. దేశవ్యాప్తంగా 50 శాతం ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెంచేలా కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను పవన్ స్వాగతించారు. 2024 ఎన్నికల్లో అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపటం కోసం సీట్ల విషయంలో రాజీపడాల్సి వచ్చిందని తెలిపారు. కూటమి కోసం అప్పుడు తగ్గినా ఈసారి నియోజకవర్గాల పునర్విభజన రూపంలో మంచి అవకాశం ఉంటుందని పార్టీ ఎమ్మెల్యేలతో చెప్పినట్లు తెలిసింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో సమస్యల గురించి చర్చించారు. అక్కడ కూటమి పార్టీల నేతలతో సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. జనసేన పార్టీ బలోపేతం కోసం జిల్లా, మండల స్థాయి కమిటీల విషయంపై సమావేశంలో చర్చించారు. అదే విధంగా సభ్యత్వ నమోదుపైన పవన్ కల్యాణ్ సమీక్షించారు. సభ్యత్వ నమోదు బాగా జరిగిందని గతేడాది కంటే సభ్యులు పెరిగారని పవన్ అన్నట్లు సమాచారం. ఇప్పటికే పార్టీలో 15 లక్షల మేర సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వ నమోదు గడువును మరికొన్ని రోజులు పెంచడంపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ తో పాటు ఎమ్మెల్సీ నాగబాబు పాల్గొన్నారు.

**గిరిజనుల మధ్య పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

కాగా ఇటీవల జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని అల్లూరి జిల్లాలో గిరిజనుల మధ్య నిర్వహించారు. వారికి మరింత దగ్గర అవ్వాలనే క్రమంలో గిరిజనుల చెంతకు వచ్చారు. అడవితల్లి బాట పథకంలో భాగంగా నిర్మించిన రహదారులు పరిశీలనతో గిరిపుత్రుల బాగోగులు తెలుసుకునేందుకు ఆయన అల్లూరి జిల్లాలో పర్యటించారు. మ్నుందుగా అల్లూరి జిల్లా ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన పయనమైన పవన్ కల్యాణ్ మార్గమధ్యలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఓనూరు జంక్షన్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అరకు పార్లమెంటు ఇంఛార్జి గంగులయ్య, నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## విజయవాడకు మూడు గంటల్లో చేరే విధంగా రహదారి నిర్మాణం

-మొదటిపేజీ తరువాయి

ఉన్నాయని, రోడ్డు దాటాలి అంటే ఇబ్బంది పడుతున్నారని, అనేక మంది ప్రమాదానికి గురవుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. తుక్కుగూడ నుంచి శ్రీశైలం వెళ్లే రహదారిని ఆరు లైన్ల రోడ్డుగా విస్తరించాలని కోరారు. శ్రీశైలం జాతీయ రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. తాండూరు నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. బుద్దారం, నాగులపల్లి రోడ్లు మంజూరు చేయాలని కోరారు.

**ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని విజ్ఞప్తి**

పనామా వద్ద ఫ్లై ఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారని గుర్తు చేశారు. మంజూరు అయితే చేయించారని కానీ పనులు ఎప్పటి వరకు ప్రారంభిస్తారనేది మంత్రి సమాధానం చెప్పాలని అడిగారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద ట్రాఫిక్ జామ్ అవుతుందని, ప్రభుత్వం చొరవ తీసుకుని మత సంప్రదాయాలకు అనుగుణంగా మరొక్క చోట స్థలాలు కేటాయిస్తే, ట్రాఫిక్ రద్దీ తగ్గించవచ్చని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

**తెలంగాణలోని రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యం**

హైదరాబాద్ జంట నగరాల రోడ్లపైనే సభ్యులు మాట్లాడారని, నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 65 కాలనీలు అక్కడ ఉన్నాయని, దాదాపు 12 లక్షల మంది ఉన్నారని అన్నారు. నాగపూర్ తరహాలో డబుల్ డెక్కర్ రోడ్డు కావాలని నితిన్ గడ్కరీని కోరినట్లు చెప్పారు. డబుల్ డెక్కర్ రోడ్డు ప్రపోజల్స్ పంపడం జరిగిందని మూడు, నాలుగు నెలల్లో మంజూరు చేయించుకుని, ఆరు నెలల్లో పనులు ప్రారంభించేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఏపీలోని విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా 6 లైన్ రోడ్?తో పాటు డబుల్ డెక్కర్ రోడ్డు మంజూరు చేయించుకున్నామని వివరించారు. "డబుల్ డెక్కర్ రోడ్డు కోసం కేంద్రానికి లేఖ రాశాం. వారు కూడా అనుమతి ఇచ్చారు. ఆ రోడ్డు వస్తే ట్రాఫిక్ సమస్య ఉండదు. హయత్ నగర్? పరిధిలో కాలనీ ప్రజలకు కూడా ఇబ్బందులు ఉండవు. ఆరు వరుసల రోడ్డు, డబుల్ డెక్కర్ రోడ్డు పూర్తైతే 2, 3 గంటల్లో విజయవాడకు చేరుకోవచ్చు. ఈ రోడ్డు తొందరగా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం"- కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి

## ఆలాంటి తప్పు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అనుకోను

హైదరాబాద్: నియోజకవర్గాల డిలిమిటేనేషన్‌ను స్వాగతిస్తున్నామన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. డిలిమిటేషన్ అనేది ఎప్పుడో జరగాలని, ఇప్పటికే ఆలస్యమైందన్నారు. ఏపీ విభజన చట్టంలోనే నియోజకవర్గ పునర్విభజన హామీ ఉందన్నారు కేటీఆర్. ఈ మేరకు మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. 'పార్లమెంట్‌లో దక్షిణాదికి 24 శాతం ప్రాతినిధ్యం ఉంది. దానిని యథావిధిగా కొనసాగించాలి. కేంద్రం దక్షిణానికి అన్యాయం చేస్తుందని నేను అనుకోను. దక్షిణాది కుటుంబ నియంత్రణను బాగా పాటించింది. కుటుంబ నియంత్రణ పాటించని వారికి నజరానా.. పాటించిన వారికి జురుమానా అంటే కుదురదు. ఆలాంటి తప్పు ప్రభుత్వం చేస్తుందని అనుకోను. డీలిమిటేషన్ జరిగితే ప్రజలకు సేవ చేసే అవకాశం ఎక్కువ మందికి వస్తుంది. అశ్వారావుపేటలో ఒక లక్షా 30వేల ఓట్లు ఉంటే.. శేరిలింగంపల్లిలో 9లక్షల ఓట్లు ఉన్నాయి. డిలిమిటేషన్‌తో ఈ వ్యత్యాసం పోతుంది' అని అన్నారు కేటీఆర్ ఇక ఫార్ములా రేస్ కేసు గురించి కేటీఆర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల డైవర్షన్ కోసమే ఈ ఫార్ములా కేసు. చార్జ్‌షీట్. ప్రజల దృష్టిని మరల్చడానికి చార్జ్‌షీట్ వ్యవహారం. ఫార్ములా ఈ-రేసింగ్ కేసు లొట్టపీస్ కేసు. నేను మొదటి నుంచి చెప్తొన్న.. ఇది లొట్ట పీస్ కేసు. న్యాయస్థానాల్లో ఫార్ములా ఈ -రేసు కేసు నిలబడదు. ఈకేసులో ఎవరికైతే లబ్ధి జరిగిందని చెప్తున్నారో.. వారితో రేవంత్ దావోస్ లో మంతనాలు జరిపారు. కక్ష ఉంటే నామీద తీర్చుకోండి. అధికారులను ఎందుకు బలి చేస్తున్నారు?, డబ్బులు చెల్లింపుపై నేనే మంత్రిగా నిర్ణయం తీసుకున్నాను. దమ్ముంటే నామీద చర్యలు తీసుకోవాలి. ఎక్కడా డబ్బులు దారి మళ్ళలేదు. తప్పు జరగలేదు. బ్యాంక్ టు బ్యాంక్ ట్రాన్సక్షన్ జరిగింది. అరెస్ట్‌ల గురించి రేవంత్ రెండేళ్ళుగా చెప్తూనే ఉన్నారు. రిమాండ్‌కు పంపేది కోర్టులు.. రేవంత్ రెడ్డి కాదు' అని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో పలు బంకుల్లో పెట్రోల్ లేదని బోర్డులు

హైదరాబాద్ పరిధిలో పలు బంకుల్లో పెట్రోల్ లేదని బోర్డులు దర్శనమిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా అంబర్?పేటలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. అంబర్?పేటలోని పలు పెట్రోల్ బంకుల్లో ఓన్లీ డిజైన్, పెట్రోల్ లేదని బోర్డు దర్శనమిచ్చాయి. గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్ల దగ్గర ఆటో డ్రైవర్ల నిరీక్షణ చేశారు. గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్ నిర్వహకులు గ్యాస్ ఎప్పుడు వస్తుందో తమకు తెలియదని, గ్యాస్ వచ్చినప్పుడు ఫిల్ చేస్తామని చెప్తున్నారు. ఇల్లు గడవడం లేదంటూ ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కిలో మీటర్ మేర ఆటోల లైన్**

పాతబస్తీలో అనేక పెట్రోల్ పంపులు, గ్యాస్ పంపులు మూసివేయబడ్డాయి. పెట్రోల్, గ్యాస్ పంపులపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. గ్యాస్ కోసం 8 గంటలుగా ఆటో డ్రైవర్లు ఎదురుచూస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్?పురా, మీర్ అలం, హస్సన్ నగర్, చంపాపేట్, సంతోష్ నగర్ ప్రాంతాల్లోని పలు పెట్రోల్ బంకులు బంద్ అయ్యాయి. పెట్రోల్ లేదు అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. పెట్రోల్ దొరకదన్న పుకార్లతో పాతబస్తీలో చాలాచోట్ల క్యాన్లలో తీసుకెళ్లడం కనిపించింది. గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్ల దగ్గర కిలో మీటర్ మేర ఆటోల లైన్ ఉంది. ఈ ఘటనలపై తెలంగాణ ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ స్పందించింది. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ లేదా వంట గ్యాస్ - ఎల్?పీజీ కొరత ఏ మాత్రం లేదని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేస్తోంది. అన్ని ఆయిల్ రిఫైనరీల నుంచి స్థానిక డిపోల వరకు ఇంధన సరఫరా యంత్రాంగం పూర్తిగా, సక్రమంగా పని చేస్తోంది. అన్ని జిల్లాల్లోని ప్రజల రోజువారీ అవసరాలను తీర్చడానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయి. కొన్ని పెట్రోల్ బంకుల్లో పొడవైన క్యూలు, తాత్కాలికంగా "నో స్టాక్" బోర్డులు కనిపించడానికి ప్రధాన కారణం తప్పుడు వదంతుల వల్ల ప్రజలు భయపడి అకస్మాత్తుగా ఇంధనం కొనుగోలు చేయడానికి ఎగబడటమేనని పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది.

**డీలర్లకు చిన్నపాటి తాత్కాలిక సమస్యలు**

డిపోల్లో తగినంత ఇంధనం ఉన్నప్పటికీ, ప్రజలు అనవసరంగా తమ వాహనాల ట్యాంకులు పూర్తిగా నింపుకోవడానికి పరుగులు తీయడం వల్లే ఈ కృత్రిమ కొరత ఏర్పడుతోందని ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ ప్రస్తావించింది. అంతే కాకుండా, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) ముందస్తు చెల్లింపు విధానాల్లో మాత్రమే చేసిన కొన్ని మార్పుల వల్ల స్థానిక డీలర్లకు చిన్నపాటి తాత్కాలిక సమస్యలు ఎదురయ్యాయి. ఇది కేవలం అంతర్గత పరిపాలన పరమైన విషయం మాత్రమే తప్ప సరఫరాలో ఏం లోపం కాదని పేర్కొంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ పరిస్థితి చక్కదిద్ది అందరికీ సమానంగా ఇంధనం అందేలా చూడటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పెట్రోలియం సంస్థలు, పోలీసు శాఖతో కలిసి పెట్రోల్ బంకులను నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇంధనం అక్రమంగా నిల్వ చేసినా, బ్లాక్ మార్కెట్ చేసినా లేదా గృహ అవసరాలకు వాడే గ్యాస్ సిలిండర్లు వాణిజ్య - కమర్షియల్ అవసరాలకు అక్రమంగా మళ్లించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని, భయాందోళనలతో అనవసరంగా ఇంధనం కొనుగోలు చేయవద్దని ప్రభుత్వం కోరుతోంది.

# మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పరామర్శ





**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి మార్చి 24:** ఈరోజు మండలంలోని పెద్దలక్ష్మిపురం నందు బూత్ కమిటీ కన్వీనర్ బమ్మిడి గణపతి సోదరుడు చంద్రశేఖర్ ఇటీవల ప్రమాదవశాత్తు కాలం చేసినందున వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి నాయకులతో కలసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు

# సివిల్ సప్లై గోడౌన్ లో బియ్యం నిల్వలపై జరిగిన తనిఖీ ,వివరాలు బయట పెట్టాలి

## బిజెపి చిట్టా మధు,,,



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలుప్రతినిధి . బోర శివారెడ్డి.:** సివిల్ సప్లై గోడౌన్ లో తనిఖీలు సందర్భంగా అధికారులు సేకరించిన బియ్యం శాంపిల్స్ వివరాలు బయట పెట్టాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. అధికారులు గోడౌన్ లో తనిఖీలు చేసి బియ్యం శాంపిల్స్ తీసుకొని పది రోజులకు పైకి గడుస్తున్నా ఇప్పటి వరకు బయట పెట్టకపోవడం, స్టాక్ తనిఖీ సమయంలో మీడియాను అనుమతించకపోవడం పై బిజెపి అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. బిజెపి నాయకులు మధు తెలిపారు. బియ్యం శాంపిల్స్ సేకరించిన ఇప్పటివరకు నివేదిక బయట పెట్టకుండా గోప్యంగా ఉంచడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. గతంలో కూడా గోడౌన్ లో తనిఖీలు చేసిన పౌరసరఫరాల శాఖ అధికారులు నివేదికను బయట పెట్టలేదని,ఇప్పుడు కూడా పది రోజులుగా పత్రికలలో వచ్చిన,ప్రజలకు,ప్రభుత్వానికిమీరు చేసినతనిఖీ రహస్యాన్ని,రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి పిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. కొంతమంది అధికారులు రైస్ మిల్లర్స్ కు సహకరిస్తున్నారు పౌర సరఫరాల శాఖ అధికారులతో కాకుండా విజిలెన్స్ అధికారులతో నిస్పక్షపాతంగా గొల్లప్రోలు సివిల్ సివిల్ సప్లై గొడౌన్లో తనిఖీలు నిర్వహించి, అక్రమాలు బయట పెట్టాలని మధు డిమాండ్ చేశారు.

# దళిత భూముల పట్ల చిన్నచూపా ఎమ్మార్పీఎస్ అనుబంధ మహాజన సోషలిస్టు పార్టీ



**బనగానపల్లె( కోవెలకుంట్ల)ప్రజా జ్యోతి మార్చి 24(యస్.భాస్కర్ స్టాప్ రిపోర్టర్ ) :** కోవెలకుంట్ల పట్టణంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ మహా జన సోషలిస్టు పార్టీ కోవెలకుంట్ల మండల అధ్యక్షుడు దండు రామసుబ్బయ్య గారి ఆధ్వర్యంలో 18 ఎకరాలకు సంబంధించిన రైతులు కోయిలకుంట్ల పంచాయతీ ఈవో ప్రకాష్ నాయుడు గారిని కలసి ఆయనకు మెమరాండం ఇచ్చారు గత ఏడు సంవత్సరాల నుంచి 18 ఎకరాలలో కోయిలకుంట్ల పంచాయతీ కాలువల ద్వారా వచ్చు మురుగునీరు వల్ల ప్రతి సంవత్సరం రైతులు దాదాపుగా 15 వేల రూపాయలు ఖర్చు చేసి సాగుకు అనుకూలంగా చేసుకోవడం విత్తనం టైంలో పడే వర్షాల వల్ల కోయిలకుంట్ల కొన్ని కాలనీల నుంచి వచ్చే నీరు బిజినెస్ఎన్ఎల్ టవర్ గుండా వచ్చి దాదాపు 18 ఎకరాలు మురుగునీటి ముంపుకు గురై ఒక్కొక్క రైతు లక్ష రూపాయల వరకు నష్టపోవడమే కాకుండా భూములు అన్ని చౌడు నెలలుగా మారిపోయాయి. దీనికి ఇప్పటివరకు ఎవరు ఎటువంటి బాధ్యత తీసుకోలేదు. ప్రతి సంవత్సరం పంచాయతీ ఆఫీస్ వారికి ఎన్ని అర్జీలు ఇచ్చిన ఇంతవరకు శాశ్వత పరిష్కారం మార్గం చూపలేదు. గతంలో ఆ మురుగునీరు రేగి పండ్ల తోటలలో పాదులు నింపుకుంటూ ప్రవహించి చెన్నారెడ్డి పొలం హద్దులో ఉన్న జూలేరు వాగులో కలిసేటివి. ఆ మురికి నీటికి ఈ 18 ఎకరాల పొలానికి ఎటువంటి సంబంధం లేదు అని వివరించడం జరిగింది. ఈ సంవత్సరం అయినా కనీసం పనులు మొదలు కాకముందే శాశ్వత పరిష్కారం చూపించి దళిత రైతులను ఆదుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# క్షయ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం

## డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి



**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, మార్చ్ 24 :** ఒకరు సమన్వయంతో పనిచేసి కె రహిత సమాజం నిర్మించుకుందామని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన చెన్నూరు లో మంగళవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నివారణకు తీసుకోవలసిన. వ్యాధి చికిత్స గురించి వివరించారు, వ్యాధి గ్రహస్తులు ఆరు నెలల పాటు చికిత్స తీసుకోవలసిన వలసిన అవసరం ఉందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట సుబ్బయ్య, చందన, సుధా, ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు నేను రెండు బుక్ చేశాక రానే రాలే

# క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి:

## హెల్త్ ఇన్స్పెక్టర్ శివన్న

**గుంతకల్లు మార్చి 24 (ప్రజా జ్యోతి):** క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, క్షయ వ్యాధిని అంతమొందించడం సాధ్యమని క్షయ వ్యాధిలేని సమాజాన్ని నిర్మించడమే మన లక్ష్యమని రైల్వే హెల్త్ చీఫ్ ఇన్స్పెక్టర్ శివన్న అన్నారు. మార్చి 24 ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా రైల్వే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సూచనల మేరకు మంగళవారం గుంతకల్లు రైల్వే స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న అవుట్సోర్సింగ్ హౌస్ క్లీనింగ్ కార్మికులకు క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శివన్న మాట్లాడుతూ క్షయ వ్యాధి వచ్చినపుడు రెండు వారాలకు మించి దగ్గు, రాత్రి పూట జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవ డం, తెమడలో రక్తం పడటం లాంటి లక్షణాలతో క్షయవ్యా ధిగా గుర్తించి మీ దగ్గరలో ఉన్న




ఆరోగ్య కేంద్రాలలో తేమడ పరీక్ష ద్వారా క్షయ వ్యాధిని నిర్ధారించుకోవచ్చ న్నారు. డాక్టర్ సూచించిన మందులను క్రమం తప్పకుం డా పూర్తి కాలపరిమితి కోర్సు వాడాలని మధ్యలో ఆపినట్లై తే వ్యాధి ముదిరి ప్రాణాంతక టీబీగా మారి ప్రాణం కూడా కోల్పోవచ్చాన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శు భ్రత పాటి స్తూ దగ్గు వచ్చినపుడు చేతి రుమాలు వాడడం, మాస్కల్ ధరించడం వలన ఒకరి నుంచి మరొకరికి రాకుండా



జాగ్రత్త పడవచ్చన్నారు. టీబీ పేషెంట్ కి మందులు ఉచితంగా ప్రభు త్వం ఇస్తుందని,వ్యాధి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెల్త్ ఇన్స్పెక్టర్ అఖిలేందర్, స్టేషన్ మాస్టర్ మురారి లాల్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రమణ మరియు రైల్వేస్టేషన్ అవుట్సోర్సింగ్ హౌస్ క్లీనింగ్ 50 మంది కార్మికులు పాల్గొన్నారు

# పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే

**గుంతకల్లు మార్చి 24 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి తో కలిసి మంగళ వారం గుంతకల్లు పట్టణం లోని 9వ వార్డు రాజేంద్రప్ర సాద్ మున్సిపల్ ఉన్నంత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాఠశాల నందు పర్యటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందు తుందా లేదా అని పాఠశాల యాజమాన్యాన్ని మరియు విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు విద్యాశాఖ మరి యు ఐటీ శాఖ



మంత్రివర్యు లు నారా లోకేష్ విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో స్కూల్ కిట్ ను అందించడం జరిగిందని,అదేవిధంగా ప్రతి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేప ట్టారని కచ్చితంగా పాఠశాల లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కు



తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ మస్తాన్ రావు, టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్, టిడిపి మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు రాజేంద్రప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎటపాక సచివాలయంలో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలి

## జిల్లా గ్రీవెన్స్‌లో ఆదివాసి సంక్షేమ పరిషత్ వినతి

## కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

## సేవలు ఆలస్యం... సచివాలయం చుట్టూ ప్రజల తిరుగుడు

**ఎటపాక, మార్చి 24 (ప్రజాజ్యోతి):** ఎటపాక సచివాలయంలో కీలక సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండటంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆ పోస్టులను భర్తీ చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం రంపచోడవరం ఐటిడిఏలో నిర్వహించిన జిల్లా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతి




పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో ప్రజలకు అత్యవసరమైన పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉండటంతో సచివాలయ పనులలో ఎక్కువ భాగం ప్రభావితమవుతోందన్నారు. అలాగే ఏఎన్ఎం లేకపోవడంతో ప్రజా ఆరోగ్య సేవలు సక్రమంగా అందడం లేదని పేర్కొన్నారు.భూ సమస్యల పరిష్కారానికి కీలకమైన ల్యాండ్ సర్వేయర్ పోస్టు ఖాళీగా ఉండటం ప్రజలకు ఇబ్బందిగా మారిందని, జూనియర్ లైన్మెన్ మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యుత్ మరియు మౌలిక వసతుల పనులు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. ముఖ్యమైన సిబ్బంది లేకపోవడంతో ప్రభుత్వ సేవలు సకాలంలో అందక ప్రజలు సచివాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు.

# పిఠాపురందివ్యాంగులను గుర్తించండి


## -- దివ్యంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చండి సంఘ అధ్యక్షుడు. శ్రీను

**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు.ప్రతినిధి . బోర శివారెడ్డి.:** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దివ్యాంగ శక్తి ఫ్రీ బస్ 18 వ తారీకు అమలలో భాగంగా రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాలు ఎమ్మెల్యేలకు ఆయా ఇన్చార్జిలకు మెమో పంపించడం జరిగింది. అందులో భాగంగా పిఠాపురం నియోజవర్గంలో దానికి వ్యతిరేకంగా జరిగింది. ఎప్పటి నుంచో స్థానికంగా ఉన్న వికలాంగులను వదిలి. సంఘ నాయకులను కూడా గుర్తించకుండా. వేరే జిల్లా నుంచి వచ్చి ఎలక్షన్ ముందు వచ్చిన వారిని. గుర్తిస్తున్నారని.. ఎలక్షన్ టైం లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆయన నన్ను నమ్మండి 2016 చట్టం అమలు చేసి అందులో మిమ్మల్ని భాగస్వాములు. చేస్తానని పవన్ కళ్యాణ్ మాట ఇచ్చారని ఆదేశాల ప్రకారం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ అత్యధిక మెజార్టీతో గెలిసి ఓట్లు.వేసి




గెలిపించుకున్నామని మమ్మల్ని దూరం పెట్టారని . ప్రశ్నిస్తే ఫోటోలు తీసి మీ అంతు చూస్తాను అని అనడం తగదని దివ్యంగా సంఘాలు మండి పడుతున్నాయి. సమాచారం సంఘ నాయకులు చేర వేయకుండా వేరే వర్గం వాళ్లకి చేరావేయడం. ఏమిటీ ని. ఈ నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ వికలాంగుల కు న్యాయం చేయాలనీ ప్రతి కార్యక్రమనుకు పిఠాపురం వేరే వర్గం వారిని గుర్తించడం నియోజవర్గంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి ఎంతో మంది నాయకులు మారారు ఏనాడు కూడా నియోజకవర్గంలో ఎలాంటి గొడవలు పడలేదని ఈ నియోజకవర్గంలో వికలాంగుల విడదీయడం. గొడవలు పెట్టడం. జరుగుతున్నాయని . అనేక వార్తా పత్రికల్లో వచ్చిన ఇక్కడ ఉన్న నాయకులు పట్టి పట్టనట్టు. వ్యవహరిస్తున్నారని. శ్రీను ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రేపు రాబోయే స్థానిక ఎలక్షన్లో మాసత్తా చాటుతామని ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను పవన్ నెరవేర్చాలని హక్కుల పరిరక్షణ సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఉలవశెట్టి శ్రీను ఇలాంటి పునరుత్వం కాకుండా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మొగలి కనక లక్ష్మి ఉమ్మిడి రాజు కృప కొంగు శ్రీను దివ్యంగుల నాయకులు పాల్గున్నారు

# గంగమ్మ దేవత దేవస్థానంలో హుండీ లెక్కింపు -- రూ.7.67 లక్షల ఆదాయం



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ మార్చి 24 :** చింతకొమ్మదిన్నె మండలం కొత్తపేట గ్రామంలోని శ్రీ గంగమ్మ దేవత దేవస్థానంలో హుండీలను దేవాదాయ ధర్మాదాయ శాఖ కడప అధికారి పి. సురేష్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో తెరిచి లెక్కించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి మూడే కృష్ణ నాయక్, ఆలయ చైర్మన్ సోమల మాధవరెడ్డి మరియు పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.హుండీ ద్వారా మొత్తం రూ.7,67,481/- ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. బంగారం, వెండి రూపంలో ఎటువంటి కానుకలు రాలేదని ఆలయ కార్యనిర్వహణాధికారి మూడే కృష్ణ నాయక్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సేవకులు, భక్తులు, అర్చకులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ



**బనగానపల్లె (కోవెలకుంట్ల)ప్రజా జ్యోతి( స్టాప్ రిపోర్టర్యస్.భాస్కర్ )మార్చి 24:** కోయిలకుంట్ల పట్టణంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ పిల్లలు ఎర్రటి ఎండలో మధ్యాహ్నం సమయంలో కాళ్లు కాలుతూ నడుస్తూ ఉంటే చూసి మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలు కోవెల రంగమ్మ గారు 15 మంది చిన్న పిల్లలకు చెప్పులు కొనిచ్చి తన మానవత్వాని చాటుకున్నారు అనంతరం అమే మాట్లాడుతు చిన్న పిల్లలు ఎర్రటి ఎండలో కాళ్లు కాలుతు నడస్తు ఉంటే చూడలేక చెప్పులు కొనిచ్చామన్నా చిన్న పిల్లలు దైవంతో సమానం అని సమాజం పంట్ల అవగాహన పెంచుకుని సామాజిక సేవలను అలవర్చుకొవాలని సూచించారు సమాజసేవలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అమే కోరారు

# ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు**





**రాయచోటి మార్చి 24 ప్రజా జ్యోతి :** రాయచోటి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట నివాస స్థల దరఖాస్తు లబ్ధిదారులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో అర్హులైన పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు నివాస స్థలాలు కేటాయించాలన్న హామీని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు, పేద ప్రజలకు ఇల్లు స్థలం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి గృహ నిర్మాణానికి తోడ్పడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ స్థలం మాత్రమే కాకుండా పూర్తి స్థాయి నివాస సదుపాయం కల్పించాలని ఎన్నో సంవత్సరాలుగా ఇళ్లులేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు తక్షణమే స్థలాలు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం మాట తప్పకుండా ఎన్నికల హామీలను అమలు చేయాలని, లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బత్తల వెంకటరమణ, కొమ్ము ఓబులేష్, కత్తి సురేంద్ర, బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్నా గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు మార్చి 24 (ప్రజా జ్యోతి):** మండలం పరిధిలోని పూలగుట్టపల్లి గ్రామం వాస్తవ్యులు శ్రేయోభిలాషి అయినటువంటి కురుబ ఎర్రిస్వామి ఆహ్వానం మేరకు గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ ఆహ్వాని తుడి మనవడు కేశఖండన మరియు దేవర కార్యక్రమంలో పాల్గొని, వారు ఏర్పాటు చేసిన ఆతిథ్యంను స్వీకరించ డం జరిగింది. ఈ కార్యక్రమం లో పలువురు పూలగట్టపల్లి గ్రామం మరియు గుంతకల్లు పట్టణ, మండలం తెదేపా నేతలు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను నయ వంచన కు పాల్పడుతున్న చంద్రబాబు కూటమి ప్రభుత్వం.

**- చంద్రబాబు కి ఉద్యోగాలు ఇవ్వటం కన్నా, ఆ పేరుతో పెద్ద పెద్ద హెడ్లైన్ లు సృష్టించడం బాగా వచ్చు.**

**- జబాబు దారి లేనిజాబ్ క్యాలెండర్**

**- వైస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసిత్.**



**గుంతకల్లు మార్చి 24 (ప్రజా జ్యోతి):** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయాస్ జగన్మోహన్ రెడ్డి మరియు వైస్సార్సీపీ యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షు లు జక్కంపూడి రాజా పిలుపు మేరకు గుంతకల్లు నియోజక వర్గం సమన్వయకర్త,మాజీ శాసన సభ్యులు వై.వెంకట రామిరెడ్డి ఆదేశాలతో మంగళవారం గుంతకల్లు పట్టణంలో వైవీర్ క్యాంప్ కార్యాలయంలో జాబ్ క్యాలెండర్ పేరుతో యువత ను నయ వంచన కు పాల్పడు తున్న చంద్రబాబు కూటమి ప్రభుత్వం కుట్రలను ఎండగ డుతూ విలేకరుల సమావేశం నిర్వహించారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1.72 లక్షల పోస్టులు ఖాళీ ఉంటే కేవలం 10,060 పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ జారీ చేసి నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని ప్రచారం ఊదర కొట్టింది. ఈ పోస్టులు కూడా నాలుగు విడతల్లో వచ్చే అక్టోబర్ వరకు భర్తీ చేయను న్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగాలు చొప్పున ఐదేళ్ల కాలంలో 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పి స్తామని కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చింది. ఉద్యోగం ఇచ్చేంతవరకు నెలకి రూ.3000 చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తా మని హామీ ఇచ్చింది. 22 నెలల కాలం లో నిరుద్యోగికి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్. ఉత్తరాంధ్ర కోస్తా రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయిమెంట్ జోన్ ను,అత్యధిక ఉద్యోగ కల్పన అమించే ఎంఎస్ఎమ్ఈ సెక్టార్లకు ప్రోత్సాహం అందిస్తామంటూ మేనిఫెస్టోలో ప్రకటించింది.ఏ ఒక్కటి అమలు చేయలేదు. జాబ్ క్యాలెండర్ పోస్టర్ రిలీజ్ చేయగానే వెంటనే అపాయిం ట్మెంట్ లెటర్లు ఇచ్చినట్లుగా పబ్లిసిటీ చాలా పిక్ లెవల్లోకీ తీసుకెళ్తున్నారు. ఉద్యోగల కోసం ఎదురు చూసే ఆకలి మంటలలో ఉన్న నిరుద్యోగు లకు ఇలాంటి ప్రచారాలు, పబ్లిసిటీలతో కడుపు నండదు బాబు గారు అన్నారు. జాబ్ క్యాలెండర్ పచ్చి మోసం కాక మీరేమిటి అని ప్రభుత్వని ప్రశ్నించారు.కూటమి ప్రభు త్వం లక్షలలో ప్రభుత్వ ఉద్యోగులను తొలగించేసి, కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే కాలిగా ఉన్నాయి అని చూపటం దుర్మార్గం అన్నారు. నాడు రాష్టంలో గ్రూప్ -1,2 పోస్టులు, ఇంజినీ రింగ్, టీచర్ కాలిగా ఉన్నాయ ని ప్రచారం చేశారు.మరి ఇప్పుడు ఆ ఖాళీలన్నీ ఏమ య్యాయి.? జాబ్ క్యాలెండర్ లో ఆ సంఖ్య ఎందుకు కనిపిం చడం లేదు అని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశలలో చంద్రబాబు 6.28 లక్షల ఉద్యో గాలు ఇచమని అసెంబ్లీలో చొప్పారు. శాసన మండలిలో మంత్రి ఏమో 5.72 లక్షల ఉద్యోగాలు ఇచ్చామామి పరిస్పర ప్రకటనలో విరి డోళ్ళ తనం బయటపడిందాని అన్నారు. వైస్ జగన్ ముఖ్య మంత్రి అయినా 6 నెలలోనే ఏకంగా 1.34 లక్షల గ్రామ, వార్డ్ సచివాలయం ఉద్యో గాలు ఒకే ఒక నోటిఫికేషన్ ద్వారా నియమించిన ఘనత వైస్ జగన్ కే దక్కుతుంది అన్నారు.కూటమి నాయకు లు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయటంలో పూర్తిగా విఫలం చేద్యారు అన్నారు. ఎప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో యువత తరు పున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్య మాలు చేస్తామని తెలిప్యారు. ఈ సమావేశంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ పట్టణ అధ్యక్షుడు బోయ మనోజ్ కుమార్,మండల ఉపాధ్యక్షుడు కసాపురం గోవిందు,పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కార్యద ర్శులు రాఖీ,జాఫర్, వినయ్, విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షులు మణి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

**- సిపిఐ**




**వేలేరుపాడు : 23 మార్చి వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ ) :** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వేలేరుపాడు నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అన్ని ప్రాంతాలలో ర్యాలీ కార్యక్రమం చేపడుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 రూపాయిలు ఇవ్వాలని, పెంచిన గ్యాస్, పెట్రోల్., డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని, ఉపాధి హామి పథకానికి నాలుగు లక్షల కోట్లు నిధులు విడుదల చేయాలని, అర్హులైన ప్రతీ పేదవాడికి ఇంటి స్థలం, ఇల్లు తక్షణమే మంజూరు చేయాలని,ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని,పెద్దవాగు ప్రాజెక్టు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్స్ లో పేర్కొన్నారు. ర్యాలీ అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య , జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్, మండల కార్యదర్శి బాడిశ రాము, నాయకులు బంధం నాగేశ్వరావు, మడివి కామయ్య, పిట్టా వీరయ్య, కరటం వెంకటేశ్వర్లు, బుడిబుటి జానుబాబు, బంధం రమాదేవి, మడకం విజయ్, గడుపుల భీమరాజు, కాకా ముత్యాలరావు, పిట్ట జయ, బంధం సుక్కమ్మ, బంధం జ్యోతి, సోడే చినమ్మి పెడకం వెంకటేశ్వరావు, మడకం దుర్గారావు, కుంజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టి.బి.పైపోరాటం!..మనందరి బాధ్యత!...

**రేఖపల్లి ఆయుర్వేద డాక్టర్ నీలుపర్!..**




**వి.ఆర్.పురం,మార్చి24(ప్రజాజ్యోతి):** టి.బి.పై పోరాటం, మనందరి బాధ్యతని,రేఖపల్లి ఆయుర్వేద,డాక్టర్ నీలుపర్, స్పష్టంచేశారు.మంగళవారం పోలవరం జిల్లా,వరరామచంద్రాపురం, మండలం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నీలు ఫర్,ఆదేశానూసారంగా డాక్టర్ స్వర్ణలత, ఆధ్వ ర్యంలో మంగళవారం,టి.బి నిర్మూలన దినోత్సవర్యాలీ రేఖపల్లి హాస్పిటల్ నుండి రేఖపల్లి జంక్షన్ వరకు,భారీగా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా డాక్టర్ స్వర్ణలత, మాట్లా డుతూ,టి.బి,నినాదాలు చెప్పు కుంటూ మనపంతం టి.బి, అంతం,రెండు వారాలు మించినదగ్గు టి.బి,కావొచ్చు నని, సూచించారు.టి.బి,పై పోరాటం మనందరి భాధ్యత భావించాలని కోరారు.టి.బి.అంటే భయం వద్దని,చికిత్స చేయించుకోవాలని విజ్ఞప్తి చేశా రు. టి.బి, వ్యాధినితో కృంగి పోవద్దని,రవ్వత,వైద్యం వేయిం చుకోవాలని,బి.సి.జి, టీకా ని రోదించ బడుతుందని వివరిం చారు. టి.బి,వ్యాధిపై నినాదాలు చేస్తూ,రేఖపల్లి జంక్షన్ లో మానవహారం నిర్వహించారు. టి.బి. పై,టి.బి "హరేగా-దేశ్ జీతేగా" !అనిప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్, భద్రకాళి,హెచ్.ఏ,లు శ్రీనివాస్, సతీష్,సత్యనారాయణ,రత్త య్య, ఏ.ఎన్,ఎం,లుచంద్రమ్మ,మల్లేశ్వరి,మహేశ్వరీ,లక్ష్మి,పార్వతి,కనక,సి. హెచ్.ఓ,లుపవన్,అనూష,ఆశలు,తదితరులుపాల్గొన్నారు.

# వికీ్క ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన.




**బనగానపల్లె( కోవెలకుంట్ల) ప్రజా జ్యోతి మార్చి 24 (స్టాఫ్ రిపోర్టర్ యస్ భాస్కర్) :** బనగానపల్లె నియోజకవర్గం, కోవెలకుంట్ల పట్టణంలో విక్కీ ఫౌండేషన్ అధ్యక్షుడు విక్కీ( గోపిరెడ్డి ) నంద్యాల బ్లడ్ సెంటర్ ప్రతినిధి అచ్చు వారి ఆధ్వర్యంలో మంగళవారం కోవెలకుంట్ల లోని లక్ష్మీ వెంకటేశ్వర సినిమా థియేటర్ ఆవరణమునందు నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ శిబిరం నందు అనేకమంది యువకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విక్కి మాట్లాడుతూ వివిధ ప్రమాదాలలో తీవ్రంగా గాయపడిన వారికి అవసరమైన గ్రూపు సంబంధించిన రక్తం లభించక ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు చూసామని రక్తదానం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వాళ్ళమైతామని అలాంటి సంఘటన జరగకూడదని విక్కీ ఫౌండేషన్ సభ్యులు మరియు యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి నంద్యాల బ్లడ్ సెంటర్ ప్రతినిధి అచ్చు గారికి అందజేయడం జరిగింది.రక్తదానం చేసిన వారికి వారికి గుర్తింపుగా సేవ గుర్తింపు కార్డు ఇవ్వడం జరిగింది. పిలిచినా వెంటనే స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం ఇచ్చిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్కీ ఫౌండేషన్ సభ్యులు జాకీర్, సుల్తాన్, సురేష్ రెడ్డి ప్రవీణ్ మరియు టెక్నీషియన్లు పాల్గొన్నారు

# చెట్లే మనకు ఆరోగ్య రక్ష....

# వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత

**నెరణికి గ్రామంలో అట్టహాసంగా 'అటవీ సంరక్షణ' కళాజాతర**





**హోళగుంద, మార్చ్ 24, ప్రజా జ్యోతి న్యూస్-** పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, అడవుల సంరక్షణతోనే మానవాళికి మనుగడ ఉంటుందని ఆలూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి. శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆలూరు ఫారెస్ట్ సెక్షన్ ఆధ్వర్యంలో మండలంలోని నెరణికి గ్రామంలో 'అటవీ సంరక్షణ - వన్యప్రాణుల రక్షణ' అనే అంశంపై కళా జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళా జాతరలో కళాకారులు డప్పు వాయిద్యాలు, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారు.ముఖ్యంగా మ్యాజి షో ద్వారా అడవుల ప్రాముఖ్యతను వివరిస్తూ అలరించారు.అడవికి నిప్పు పెట్టకూడదని, చెట్లను నరకడం వల్ల కలిగే నష్టాలను ప్రదర్శనల ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు మరియు గ్రామ పెద్దలు మాట్లాడుతూ పలు కీలక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అడవులను తగులబెట్టడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందనీ,చెట్లే మనకు ఆరోగ్య రక్ష" చెట్లు ఉన్నప్పుడే సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని తెలిపారు. అదేవిధంగా జంతువులను వేటాడటం నేరమని హెచ్చరిం చారు.వన్యప్రాణుల ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో నెరణికి వెస్ట్ బీట్ ఇన్‌చార్జ్ విమల్ కుమార్, ఈస్ట్ బీట్ ఆఫీసర్ కే. బాల కృష్ణ పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు, దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ వీరనాగప్ప, టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లికార్జున, కాగల గిరప్ప, పోస్ట్ తిమ్మప్ప మరియు నెరణికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటిన సోందే రిషిత శ్రీ వర్షిని

## 89 మార్కులతో సీటు కైవసం.. పాఠశాల యాజమాన్యం హర్షం



**కూనవరం, మార్చి 24 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంత విద్యార్థులు తలచుకుంటే అసాధ్యం అంటూ ఏదీ లేదని పోలవరం జిల్లా కూనవరం మండలానికి చెందిన ఓ చిన్నారి నిరూపించింది. కూనవరం మండలంలోని చూచిరేవులగూడెం గ్రామానికి చెందిన సోందే రిషిత శ్రీ వర్షిని నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధించింది. స్థానిక శ్రీ స్వామి వివేకానంద స్కూల్‌లో ఐదవ తరగతి చదువుతున్న రిషిత, ఇటీవల విడుదలైన నవోదయ ఫలితాల్లో 89 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకునూరు కృష్ణార్జునరావు రిషితను ఘనంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన చదువు, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని రిషిత నిరూపించిందన్నారు. తన వద్ద ప్రత్యేక కోచింగ్ తీసుకుని, కష్టపడి చదివి ఈ విజయాన్ని సొంతం చేసుకోవడం తమ పాఠశాలకు గర్వకారణమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రిషిత మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆశీర్వదించారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు పాల్గొని రిషితకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతం నుంచి నవోదయకు ఎంపికైన చిన్నారిని చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మందకృష్ణ మాదిగ బుక్కపురం పర్యటనను విజయవంతం చేద్దాం

## 28న బుక్కపురంలో జరిగే విగ్రహావిష్కరణ మహోత్సవ గోడ పత్రికల ఆవిష్కరణ

### గోడపత్రికలు ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు



**హోళగుంద, మార్చ్ 24, ప్రజా జ్యోతి న్యూస్– :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం బుక్కపురం గ్రామంలో ఈ నెల 28న నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చరిత్రాత్మకం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో–ఇన్‌చార్జి మల్లికార్జున ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి మండల అధ్యక్షులు కెంచప్ప,దేవప్ప నేతృత్వంలో మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశానికి దిశానిర్దేశం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు అజరామరమని కొనియాడారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి రాక కర్నూలు జిల్లాకు గర్వకారణమని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి గ్రామం నుండి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి దిగ్విజయం చేయాలని కోరారు.మార్చి 28న బుక్కపురంలో జరిగే విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పకీరప్ప,శేషగిరి,వెంకటేష్,పల్లి ఈరన్న,కల్లప్ప,నగేష్, నాగేంద్ర,వీరేష్,మల్లయ్య,రాజు,దేవేంద్ర, మృత్యుంజయ,మంగన్న, రమేష్,మహేష్,ఉసేని,పతి, గాదిలింగ తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి సుంకులమ్మ అవ్వ గుడికి ఆర్థిక సాయం చేసిన ఈ.గోవింద్ గౌడ్



**హోళగుంద,మార్చి 24, ప్రజా జ్యోతి న్యూస్ –** లింగంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో వెలసిన సుంకులమ్మ అవ్వ గుడి పెయింటింగ్ పనుల కోసం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈ. గోవింద్ గౌడ్ తన వంతు సహాయంగా రూ.11,000/– రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.గ్రామ అభివృద్ధి, సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండే గోవింద్ గౌడ్, గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసుల అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి ఈ సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దేందుకు ఆయన ముందుకు రావడం ప్రేరణగా నిలుస్తుందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన గౌడ్,టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మొయిన్,టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లయ్య,లింగంపల్లి టీడీపీ సీనియర్ నాయకులు శేషగిరి,పార్టీ సీనియర్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో సింహ గర్జన సెగ

## -- కలెక్టరేట్‌కు కదిలిన బీసీవై పార్టీ శ్రేణులు

**కాకినాడ:**భారత చైతన్య యువజన పార్టీ (బీజ్) వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బోడె రామచంద్ర యాదవ్ పిలుపు మేరకు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌కు భారీగా తరలి వెళ్లి కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు."సింహ గర్జన" వేదికగా పార్టీ ప్రతిపాదించిన ఐదు కీలక డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు.

**అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో :** పిఠాపురం బీసీవై పార్టీ కన్వీనర్ శీరం శ్రీను మాట్లాడుతూ, బీసీ హక్కుల విషయంలో ప్రభుత్వం ఆలస్యం చేయకూడదని, వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ ఐదు డిమాండ్లను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.అలాగే, పార్టీ అధ్యక్షులు శ్రీ బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వంలో ఏప్రిల్ 11వ తేదీన విజయవాడలో ఆమరణ దీక్షకు సిద్ధమవుతున్నట్లు



ప్రకటించారు.

**ఎజెండా :**

1. బీసీ రక్షణ చట్టం తక్షణ అమలు
2. రాజధాని ప్రాంతంలో బీసీలకు 1000 ఎకరాల భూమి కేటాయింపు
3. బీసీ కులాల కార్పొరేషన్లకు తగిన నిధుల విడుదల



4. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుల గణన నిర్వహణ
5. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు మరియు చట్టసభల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు కల్పించడం

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాయుడు నాగేశ్వర్ (కాకినాడ జిల్లా కన్వీనర్),శీరం శ్రీను (పిఠాపురం కన్వీనర్), గొంప శివకుమార్ (ప్రత్తిపాడు కన్వీనర్),రాయుడు సుధాకర్ (PAC AP),పాలేపు గణేష్ (కాకినాడ టౌన్ యువ నాయకుడు),శాంతి, దేవి, గింజలా రాజా, కురందాసు రమేష్,కుండల శ్రీను గోర్ల శివాజీ, కొల్లుబోయేనా గణేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు యు పి ఎఫ్ ఒకరోజు నిరాహార దీక్ష

**గుంతకల్లు మార్చి 24 (ప్రజా జ్యోతి):**ఉద్యోగ ఉపాధ్యాయు ల పిఆర్సి ఏర్పాటు, పెండింగ్ డి.ఏ.లు, బకాయిల చెల్లింపు, మెమో నెంబర్ 57 వర్తింపు, సిపిఎస్ రద్దు తదితర ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు 2026 మార్చి 24వ తేదీ, మంగళవారం రోజున జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో నిరాహార దీక్ష రణభేరి 3.0 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గుంతకల్లు యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట మార్చి ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. పట్టణ అధ్యక్షులు ఎల్లన్న, రూరల్ అధ్యక్షులు గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి కోటేశ్వరప్పు, ముఖ్యఅతిథి గా హాజరై మాట్లాడుతూ పిఆర్సి కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి, 29% ఐ.ఆర్. వెంటనే ప్రకటించాలి. పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలి,ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలి, సిపిఎస్ రద్దు చేయాలి. మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలి,హెల్త్ కార్డుల, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కరిం చాలి, కోవిడ్ సమయంలో మరణించిన 953 పంచాయ తీ రాజ్ ఉద్యోగ, ఉపాధ్యా యుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలి,బకాయి పడ్డ డిఏ డిఆర్, అరియర్స్ సరెండర్ లీవ్స్ బకాయిలు, 11వ పిఆర్సి బకాయిలు చెల్లించా లని పలు డిమాండ్లతో దీక్ష కార్యక్రమం కొనసాగించడం జరిగిం దని, దీక్షా శిబిరం అనంతరం మండల గుంతకల్లు తాసిల్దార్ రమాదేవికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మీ న్యాయ మైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. చివరగా, ఏపీఎన్జీవోస్, పెంచిన అసోసి యేషన్స్, సంఘాల తరపున, దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరివింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజర్ రాఘవేంద్ర,జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ రాజ్ కుమార్, యుటిఎఫ్ నాయకు లు కార్యకర్తలు దీక్ష కార్యక్ర మంలో పాల్గొనడం జరిగింది. ఈ దీక్ష కార్యక్రమం ఉద్యోగ ఉపాధ్యాయులు, ఏపీ ఎన్జీవో, యూనియన్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ మేడం సంపూర్ణ, ప్రధాన కార్యదర్శి చాంద్ భాషా, మున్సిపల్ మినిస్ట్రీ రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఎర్రిస్వామి, రామాంజనేయు లు, ఏపీ పెన్షనర్స్ అసోసియే షన్, అధ్యక్షులు ఈఓ రాముడు, ప్రధాన కార్యదర్శి రామారావు, టి ఎన్ యు ఎస్



ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఆర్ హెచ్‌ఎం కాశీనాథ్, ఏపీటీఎఫ్, అర్బన్ నాయకులు, బాబా ఫక్రుద్దీన్, వీరాంజనేయులు నామనాయ క్, నారాయణ కుమారు, యుటిఎఫ్ అర్బన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లన్న రమేష్, పట్టణ గౌరవాధ్యక్షు లు శంకరయ్య, రూరల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గిరిబాబు,రామాంజనేయులు, డిస్టిక్ కౌన్సిలర్స్ రవిప్రసాద్, జయదుర్గ, మండల మహిళా కార్యకర్తలు, కస్తూరి లీలావతి, విశాలాక్షి, లావణ్య, బేబీ పద్మిని, భాగ్యవతి, పద్మావతి మంగమ్మా, సురేఖ మండల నాయకులు ఖలీల్, అబ్దుల్ రఫీ, సుధాకర్, విశ్వేశ్వర బాబు, రేవన సిద్దయ్య, పెన్నయ్య, మురళీకృష్ణ, రాజు, కృపామయుడు, గురునాథు, పెద్దయ్య, మోహన్ రాజు, చరణ్ తేజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ ధ్రువీకరణ పత్రాల ప్రదానోత్సవం

**చింతూరు, మార్చి 24:ప్రజాజ్యోతి :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ పి. యం.ఉషా పథకం ఆర్థిక సహకారంతో మంగళవారం సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలు ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నిత్యం నేటి సమాజంలో ఆడవారిపై అఘాయిత్యాలు జరుగు తున్నాయనీ, ఏదైనా విపత్కర పరిస్థితులు ఎదురైనప్పు డు మనల్ని మనం రక్షించుకోవడానికి స్వీయ రక్షణ అవసరమన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ నుండి ఎన్.లక్ష్మి మాట్లాడుతూ సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవడం వలన ఆపద ఏర్పడినప్పుడు ధైర్యంగా ఎదుర్కొని నిలబడే శారీరక,మానసిక, దృఢ సంకల్పం వస్తుందని, ఈ రోజుల్లో ఆడవారు అన్నిరంగాల్లో ముందుండి సమాజాన్ని నడిపిస్తున్నా రని, వయస్సుతో సంబంధం లేకుండా సెల్ఫ్ డిఫెన్స్ అవసర మని, రాణి రుద్రమదేవిలా బాలికలు శక్తివంతంగా తయార వ్వాలని




తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ ఎమ్.శేఖర్ మాట్లాడుతూ సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ మంచి కార్యక్రమం ప్రస్తుత రోజుల్లో అఘాయిత్యాలు బాగా జరుగుతున్నాయని ముఖ్యంగా బాలి కలు తమను తాము రక్షించుకోవడంపై స్వీయ రక్షణ శిక్షణ అవసరమన్నారు. కళాశాల పి.యం.ఉషా కోఆర్డినేటర్ జి. వెంకట్రావు మాట్లాడుతూ ఆడపిల్లల్లో ధైర్యం ఉండా లని,ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ట్రైనింగ్



పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.అనంతరం ముఖ్య అతిధిని అధ్యాప కులు, విద్యార్థులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కోఆర్డినేటర్ కె. శైలజ, ఎస్. అప్పనమ్మ, జి.హారతి, డా.వై.పద్మ,డా.కె. శకుంతల,ఎమ్. నాగ మోహన్ రావు,జి. సాయికుమార్,ఆర్. మౌనిక,బి. శ్రీనివాస రావు,ఎన్. ఆనంద్, కె.లక్ష్మీ ప్రసన్న, ఆర్. కిరణ్మయి, అధ్యా పకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 21 అనుచరులతో మావోయిస్టు నేత పాపారావు లొంగుబాటు.

**చింతూరు మార్చి 24 ప్రజా జ్యోతి :** నక్సలైట్ల నిర్మూలనకు నిర్ణయించిన తేదీకి ఆరు రోజుల ముందు, కుప్రసిద్ధ నక్సలైట్ పాపారావు తన 21 మంది సహచరులతో కలిసి ఈరోజు పోలీసుల ఎదుట లొంగిపోయే అవకాశం ఉంది. బస్తర్ డివిజన్‌లో జరిగిన అనేక ప్రధాన సంఘటనలలో పాపారావు ప్రమేయం ఉంది. అతనిపై పలు క్రిమినల్ కేసులు కూడా నమోదయ్యాయి. పాపారావు ఛత్తీస్‌గఢ్‌లోనే కాకుండా అనేక ఇతర రాష్ట్రాల్లో కూడా చురుకుగా ఉండేవాడు. పాపారావు అడవి నుంచి బయటకు వచ్చాడని ప్రత్యేక వర్గాల నుంచి సమాచారం అందింది. అతడిని గుర్తుతెలియని ప్రదేశంలో ఉంచారు. పాపారావుతో సహా 21 మంది నక్సలైట్లు ఆయుధాలతో లొంగిపోయారు. కానీ ఇప్పటివరకు అధికారిక ధృవీకరణ జరగలేదు. ఇందులో కోట్లాది రూపాయల ప్రమేయం ఉంది.పాపారావు లొంగిపోవడంతో, బస్తర్ ఇప్పుడు పూర్తి నక్సల్–స్వేచ్ఛ దిశగా పయనిస్తోంది. అతని లొంగిపోవడంతో ఆ ప్రాంతంలో ప్రధాన నక్సలైట్ కార్యకలా పాలు నిలిచిపోయాయి. గతంలో, నక్సలైట్లుగా ఉన్న పలువురు వ్యక్తులు లొంగిపోయి ప్రభుత్వ ప్రధాన స్రవంతిలో చేరారు. దీనిపై ఇంకా అధికారిక ధృవీకరణ రాలేదు. ధృవీకరించని వర్గాల



సమాచారం ప్రకారం, పాపారావు జగదల్‌పూర్‌లోని డివిజనల్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీసులకు లొంగిపోయే అవకాశం ఉంది. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాకు చెందిన పాపరావు అలియాస్ మంగు (56) ప్రస్తుతం డీకేఎస్‌జెడ్‌సీఎం సభ్యుడిగా ఉన్నారు. అతను పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీకి ఇన్‌చార్జిగా మరియు దక్షిణ సబ్–జోనల్ బ్యూరోలో సభ్యుడిగా ఉన్నాడు. అతను ఏకే–47 రైఫిల్‌ను కలిగి ఉంటాడు. అతనికి బస్తర్‌లోని నీరు, అడవులు మరియు భూభాగం గురించి బాగా తెలుసు, మరియు అతను అనేకసార్లు పోలీసుల తూటాల నుండి తప్పించుకున్నాడు.అతను లొంగిపోయినా లేదా ఎదురుకాల్పుల్లో చనిపోయినా, నక్సలైట్ పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ నాశనమవుతుంది. దేవ లొంగిపోయిన తర్వాత, ఇప్పుడు పాపారావు ఒక్కడే నక్సలైట్ బాల యోధుడు. మిగిలిన అగ్ర నాయకులు నక్సలైట్లే.అతను వృద్ధుడు. ఆ సంస్థ కేవలం ఒక్క సంవత్సరంలోనే విచ్ఛిన్నమైపోయింది.గత ఏడాదే, అత్యంత భయంకరమైన నక్సలైట్ మాడ్వి, నక్సల్ సంస్థ కార్యదర్శి బసవ గణేష్ ఉయికేతో సహా నక్సల్ సంస్థకు చెందిన 17 మంది పెద్ద కేడర్‌లు ఎన్‌కౌంటర్‌కు గురయ్యారు. భూపతి, ఎస్. రామ్‌ధేర్ వంటి పెద్ద నక్సలైట్లు వందలాది మంది సహచరులతో పాటు లొంగిపోయారు. అయితే, మిషిర్, బెస్రా, గణపతి అనే ఇద్దరు అగ్రశ్రేణి నక్సలైట్లు ప్రస్తుతం సంస్థను నడుపుతున్నారు. బస్తర్‌లోని బెటాలియన్ నంబర్ 1 కమాండర్ దేవా కూడా హింసను విడిచిపెట్టారు. ఇప్పుడు బతికి ఉన్న చిన్న నక్సలైట్లలో పాపారా ఒక్కడే ఉన్నాడు. ఒకవేళ అతను ఎన్‌కౌంటర్‌కు గురై, అరెస్టు చేయబడి, లొంగిపోయి ఉంటే, నక్సల్ సంస్థ ఖచ్చితంగా నాశనమై ఉండేది.

# దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

### జిల్లా దివ్యంగా జేఏసీ అధ్యక్షుడు అందనం దేవరాజ్ డిమాండ్

**బనగానపల్లె ప్రతినిధిప్రజా జ్యోతి మార్చి 24 (యస్.భాస్కర్ స్టాఫ్ రిపోర్టర్).** :బనగానపల్లె నియోజకవర్గంలోని కొలిగుండ్ల మండలంలోని దివ్యాంగులకు ఇళ్లస్థలాలు మంజురుచేయాలని నంద్యాల జిల్లా దివ్యాంగు అధ్యక్షుడు అందనం దేవరాజు వీఆర్ఐ రంజిత్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు తరువాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగులకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్ల స్థలాలు ఇచ్చి డబల్ బెడ్రూంలు కట్టించి ఇవ్వాలని ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు సమాజంలో దివ్యాంగులను పట్టించుకోవడం లేదని పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన దివ్యాంగుల సంక్షేమ పట్ల వివక్షత చూపుతున్నారని ఇప్పుడు దివ్యాంగులకు కృటమీ ప్రభుత్వం ఇళ్ల స్థలాల కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆయన పదేపదే ఆర్ ఐ కి తెలియజేశారు అదేవిధంగా కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల 23 డిమాండ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చిందని మూడు డిమాండ్ల నెరవేరాయని ఇక 20 డిమాండ్లు అలాగే ఉన్నాయని ఆయన తెలియజేశారు ఒక్కొక్క డిమాండ్ ను దశలవారీగా పూర్తి చేయాలని ఆయన కుటమి ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా కార్డులు కూడా దివ్యాంగులకు అందజేయాలని సమావేశంలో చెప్పారు ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీనివాసులు అన్ని గ్రామాల నుంచి దివ్యాంగులు 100కు పైగా పాల్గొన్నారు కొలిమిగుండ్ల దివ్యాంగ జేఏసీ మండల అధ్యక్షుడు మద్దిలేటి ఉపాధ్యక్షుడు సూర్యుడు అధికార ప్రతినిధి నాగేష్ వికలాంగులు కొత్తరాయుడు కృష్ణమోహన్ దస్తగిరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



# రైతన్న మీ కోసం వారోత్సవాలు

### ఎం. సుబ్రహ్మణ్యేశ్వరరావు రైతులకు కీలక సూచనల

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ మార్చి 24 :** చింతకొమ్మదిన్నె మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన "రైతన్న మీ కోసం వారోత్సవాలు" కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఎం. సుబ్రహ్మణ్యేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు జి. లక్ష్మీ మాధవి గారు, మండల వ్యవసాయ అధికారి కే. ఈశ్వర్ రెడ్డి గారు, వ్యవసాయ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులతో సమావేశమై, వారి సంక్షేమం మరియు స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి కోసం పలు ముఖ్య సూచనలు చేశారు.

**రైతుల కోసం 5 కీలక సూత్రాలు:**

1. **నీటి భద్రత:**ప్రతి ఎకరానికి సరిపడే నీటిని సమర్థవంతంగా వినియోగిస్తూ డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులు అనుసరించాలని సూచించారు.
2. **డిమాండ్ ఆధారిత పంటలు:**మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంటలు ఎంపిక చేస్తే రైతులు మంచి ధర పొందగలరని తెలిపారు.
3. **అగ్రిటెక్ వినియోగం:**ఆధునిక సాంకేతిక పద్ధతులు మరియు ఎ పి ఎ ఐ ఎం ఎస్ యాప్ వినియోగం ద్వారా నమోదు, పంట వివరాలు, ప్రభుత్వ సేవలు సులభంగా పొందవచ్చని వివరించారు.
4. **ఫుడ్ ప్రాసెసింగ్:**పంటలకు విలువను పెంచే విధంగా ప్రాసెసింగ్ చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు.
5. **ఎల్ నినో ముందస్తు చర్యలు & నవధాన్యాలు:**



ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో పెరిగే నవధాన్యాలు (మిల్లెట్స్, పప్పుధాన్యాలు) విత్తనాలు సిద్ధంగా ఉంచి ప్రీ–మాన్సూన్ డ్రై సోయింగ్ చేయాలని సూచించారు.కార్యక్రమంలో రైతులు చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# 12వ( PRC )పి ఆర్ సి కమిషన్ చైర్మన్ ను నియమించాలి

### యుటిఎఫ్ రణభేరి 3.0 పిలుపు

**మార్చి 24 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ):** 12వ పిఆర్సి కమిషనర్ ను వెంటనే నియమించాలని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు యస్ దావీదు,యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర సహాధ్యక్షులు నాగమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారి నాగరాజు జిల్లా కార్యదర్శి గుమ్మల బాబు పూర్వపు జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎమ్మిగనూరు తాలూకా కేంద్రంలోని సోమప్ప సర్కిల్ నందు ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు దావీదు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర సహాధ్యక్షులు నాగమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారి నాగరాజు జిల్లా కార్యదర్శి గుమ్మల బాబు పూర్వపు జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రామాంజనేయులు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ చైర్మన్ వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే బకాయి పడ్డ నాలుగు డీఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల అధ్యక్షులు గోవిందు మద్దతు ఇచ్చి వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని వారు కోరారు. అలాగే మేమో నెంబర్ 57 ప్రకారం 2003 కంటే ముందు విధుల్లో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని వారు కోరారు. అలాగే హెల్త్ స్కీన్ లో ఉన్న లోపాలను సవరించాలని వారు కోరారు. ఈ దీక్ష శిబిరంలో ప్రసాద్, సుధాకర్, రాజు, నరసింహ, భాస్కర్, కేశన్న ,రాజన్న, వెంకటరాముడు, గురుస్వామి, రవికుమార్,తదితరులు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా కెవిపిఎస్ మద్దతు ఇచ్చింది ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక భాకాయి లను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయులు న్యాయమైన డిమాండ్స్ కు కెవిపిఎస్ మద్దతు తెలుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు విజయలక్ష్మి, ఇందిరా, విజయ్ కుమార్, అల్లా ప్రకాష్, రామాంజనేయులు, యస్ సుధాకర్ మల్లికార్జున, రామ్మోహన్రావు, నారాయణ, కె నాగరాజు, విజయ్ కుమార్, మాదన్న, శాంతిరాజు, సుజాత, నాగ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్ష శిబిరానికి సుమారుగా 100 మంది ఉపాధ్యాయులు సంఘీభావం తెలియజేశారు.




# ప్రత్తిపాడులో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రిలే నిరాహార దీక్ష



**కాకినాడ జిల్లా మార్చి 24( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉద్యోగుల,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో రణభేరి 3.ా కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ఉన్న ఉపాధ్యాయులు మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిహారదీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ దీక్షను మండల విద్యాశాఖాధికారి వి.రాజబాబు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ కు పుణ్యవతికి అందజేశారు.ఈ సందర్భంగా యుటీఎఫ్ రాష్ట్ర జిల్లా కార్యదర్శులు టి చక్రవర్తి, వి.వి.రమణ మాట్లాడుతూ తక్షణమే పిఆర్సి అమలు చేయాలని,పిఆర్సి కమిషన్ చైర్మన్ ని వెంటనే నియమించాలని,ఐఆర్ 29 శాతం వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని,పెండింగ్ బకాయిలకు రూట్ మ్యాప్ ప్రకటించాలని,పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డిమాండ్లు అమలు చేయని పక్షంలో ఈనెల 24వ తేదీ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఒకరోజు నిరాహార దీక్ష, ఏప్రిల్ 1, 2 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో రెండు రోజుల నిరాహార దీక్షలు,ఏప్రిల్ 15 నుంచి 19 వరకు రాష్ట్రస్థాయిలో ఐదు రోజుల నిరాహార దీక్ష,ఏప్రిల్ 24 న చలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు తోట సీతారామయ్య,జట్ల సోమరాజు,ఎఫ్ డబ్ల్యూ ఎస్ ఆర్ రామలింగేశ్వరరావు,మండల యూటీఎఫ్ అధ్యక్షులు కోడి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి ఎం.వి.రమణ,గౌరవ అధ్యక్షులు జి.ఎస్.ప్రసాద్ బాబు,మండల మహిళా అధ్యక్షురాలు సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.ప్రత్తిపాడు ఎంఈవో 2 వై అచ్చిరాజు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

# సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవం ప్రారంభం

### వేదపండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు

### గణపతి పూజతో ప్రారంభమైన ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

### జలదీవాస కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం

### ఆస్వామివారికి ప్రత్యేక కైంకర్యాలు, మహా మంగళహారతి





**మార్చి 24 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం :** గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ముక్క బావిపల్లె గ్రామంలో సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఏకాహ్నిక ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేదపండితులు నంద్యాల నాగ సాయి రవి కుమార్ శర్మ, నాగ సాయి శ్రవణ్ స్వామి, మణి స్వామి ఆధ్వర్యంలో మొదటి రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మొదటి రోజు గణపతి పూజ, పుణ్యా హవాచనం, రక్షాబంధనం, పంచగవ్యం, ఋుత్విక్వరణం, సర్వ దేవత కళశ స్థాపన, ఆవాహనాది కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడినవి. అనంతరం జలదీవాస కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానమూర్తి గ్రామోత్సవం, గణపతి పురస్కరంగా సర్వదేవత రుద్రహవనాలు, ధాన్యాది అంకురార్పణ, పంచాశెయ్యాది వాసములతో స్వామివారికి ప్రత్యేక కైంకర్యాలు నిర్వహించారు. అలాగే చతుర్వేద స్వస్తి, హస్తవాదాన సేవలు, స్వామివారికి సర్వ తాళ రాగ సంకీర్తన సేవలు నిర్వహించగా చివరగా మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స.

### చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అరుదైన శిశువు జననం

### తల్లి ప్రాణాలు కాపాడిన వైద్య బృందం



**చింతూరు మార్చి 24 ప్రజా జ్యోతి :** మంగళవారం చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ( సిహెచ్ సి )లో ఒక అరుదైన మరియు క్లిష్టమైన శిశువు జననం చోటుచేసుకుంది.చింతూరు మండలంలోని ఎర్రంపేట గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ, సుమారు 6 నెలల గర్భంతో మూడు రోజుల క్రితం చెకప్ కోసం సిహెచ్ సి కు వచ్చారు. ఆసుపత్రిలో విధుల్లో ఉన్న డాక్టర్ రమణరావు ఆమెను పరిశీలించి, గర్భంలోని శిశువుకు తీవ్రమైన అభివృద్ధి లోపాలు ఉన్నట్లు గుర్తించారు.వైద్యుల ప్రకారం, శిశువులో మెదడు, దాని చుట్టూ ఏర్పడవలసిన పుర్రె ఎముకలు సరిగా అభివృద్ధి చెందకపోవడం (అనేన్సఫెలీ ) వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి సందర్భాల్లో శిశువు పుట్టిన వెంటనే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువగా ఉంటుందని డాక్టర్లు తెలిపారు .ఈ కేసు పిండంలో ఉన్న తీవ్రమైన పుట్టుకలోపాల కారణంగా అత్యంత క్లిష్టంగా మారింది. ముఖ్య లోపాలు: పుర్రె ఎముకలు సరిగా అభివృద్ధి చెందకపోవడం మెదడు కణజాలం బయటకు కనిపించడం, మెనింగోమైలోసెల్ అనుమానం,తల్లి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటం, ప్రాణాపాయం ఉన్న నేపథ్యంలో, సిహెచ్ సి వైద్య బృందం తక్షణమే స్పందించి అత్యవసరంగా లోయర్ సెగ్మెంట్ సిజేరియన్ సెక్షన్ ( ఎల్ ఎస్ సి ఎస్ ) శస్త్రచికిత్స నిర్వహించి తల్లి ప్రాణాలను విజయవంతంగా కాపాడింది.ఈ అరుదైన, సవాలుతో కూడిన కేసును సమర్థవంతంగా నిర్వహించిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, సహాయక సిబ్బంది సేవలను ఆసుపత్రి యాజమాన్యం అభినందించింది.

# కొలుమలపల్లి పంచాయితీ లక్కిరెడ్డి పల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం




**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ మార్చి 24 :** చింతకొమ్మ దిన్నె కొలుమలపల్లి పంచాయితీ పరిధిలోని లక్కిరెడ్డి పల్లిలో రూ.24 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ప్రారంభించారు.దీంతో పాటు, గత 60 సంవత్సరాలుగా సమస్యగా ఉన్న స్మశానవాటికి వెళ్లే దారిని పరిష్కరించి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయించినందుకు గ్రామ ప్రజలు పుత్తా నరసింహా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవలను ఎప్పటికీ మరచిపోలేమని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి మాట్లాడుతూ, కొలుమలపల్లి పంచాయితీలో ఇప్పటివరకు రూ.1 కోటి 26 లక్షల అభివృద్ధి పనులు పూర్తి చేశామని, రాబోయే రోజుల్లో రూ.2 కోటి 50 లక్షల అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామచంద్రాయపల్లి- దొడియం రహదారి దారుణం

### సింగిల్ రోడ్డుతో పెరుగుతున్న ప్రమాదాలు

### పట్టించుకోని అధికారులు అంటూ ప్రజల ఆవేదన





**మార్చి 24 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం :** మైలవరం మండలంలోని రామచంద్రాయపల్లి నుండి దొడియం గ్రామానికి వెళ్లే రహదారి దారుణంగా మారింది. రోడ్డంతా గుంతలు, మట్టి మరియు రాళ్లతో నిండిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి సింగిల్ రోడ్ కావడంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ముఖ్యంగా రెండు చక్రాల వాహనాలు నడిపే వారు పలుమార్లు జారి పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనాలు నడపడం కూడా కష్టంగా మారింది. రాత్రి సమయాల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రామచంద్రాయపల్లి- దొడియం రహదారిని మరమ్మతులు చేసి, ప్రజలకు సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఉత్సాహభరితంగా జనసేన సభ్యత్వ నమోదు




**గుంతకల్లు మార్చి 24 (ప్రజా జ్యోతి):** మంగళవారం పట్టణంలోని రాయల్ సర్కిల్లో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం పూలరమణ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. పూల రమణ మాట్లాడుతూ జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదుకు స్పందన లభించింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు, రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకున్న నిబద్ధతకు ఆకర్షి తులై ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఉద్యమి సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నా రని, జనసేనాని అడుగుజా డల్లో నడిచే ప్రతి ఒక్కరూ సమాజ మార్పులో భాగస్వా ములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమము మంగళవారం చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు జరగడ మైనది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాలాజీ గోపి , పూల శ్రీరాములు,రవి, బాలాజీ, ముని లింగేష్, భాస్కర్, వీర మహిళలు వక్కల ఉమా లతా, స్వర్ణ, రాజేశ్వరి, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు




**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్ :మార్చి 24: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో చీఫ్ అంజి:** హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం రూరల్ మండలం చెలివెందుల పంచాయతిలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు ఏటా 20 వేలు అందించిన సందర్భంగా ఇంటింటి వెళ్లి కరపత్రాలను రైతులకు అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ హిందూపురం మండలం టీడీపీ కన్వీనర్ హెచ్ ఎన్ రాము సింగిల్ విండో అధ్యక్షులు శంకర్ మాజీ సర్పంచ్ చిన్నరెడ్డి అగ్రికల్చర్ ఏ ఓ రాంచంద్ర విజి రెడ్డి కుమార్ రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది

## రాఘవేంద్ర చారి, మృతి నివాళులుర్పించి 5000 వేలు ఆర్థిక సహాయం అందజేసిన మెకానిక్ ల సంఘం సభ్యులు..



**కంబదూరు మార్చి 24(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల కేంద్రానికి చెందిన మోటార్ మెకానిక్, రాఘవేంద్ర చారి, అనారోగ్యం కారణంగా సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కంబదూరు మెకానిక్ ల సంఘం సభ్యులు మృతుని నివాసానికి వెళ్లి అతని భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మెకానిక్ సంఘం సభ్యుల తరుపున వారి కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రభుత్వ భూమి కబ్జా చేసి అక్రమ రహదారి నిర్మించిన వ్యాపారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి కేసు నమోదు చేయాలని అనంతగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్.


**అనంతగిరి మండలం. మార్చి 24. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.:** నిరక్షరాశులయిన అమాయక గిరిజనులు భూములను దోచుకోవడమే కాకుండా ప్రభుత్వ భూములను కూడా దోచుకుని అనుమతి లేని భవనాలు అనుమతులు లేని రహదారుల నిర్మాణాలు చేపట్టి ఇష్టారాజ్యంగా భూ వ్యాపారులు చలామణి అవుతున్న నాయకులు గానీ సంబంధిత మండల శాఖ అధికారులు గానీ స్పందించకపోవడం విచారకరం. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. బీం పోలు పంచాయతీ పరిధి నేరేడువలస గ్రామ పరిసర ప్రాంతాలలో భూములు కొనుగోలు చేసిన గిరిజనేతర వ్యాపారి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ రహదారి నిర్మాణం చేపట్టి ఉన్నారని స్థానిక ప్రజలు ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మార్వో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వి.శంకరరావు ఎస్టీ సెల్ అధ్యక్షుడు. మోస్య రంజిత్ పార్టీ సీనియర్ నాయకుడు. మాదల సింహాద్రి పార్టీ నాయకుడు. తదితరులు మంగళవారం నాడు అనంతగిరిలో విలేకరులను కలిసి డిమాండ్ చేశారు. వైయస్సార్ ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు వ్యాపారులు కబ్జా చేసి ఉన్నారని నేడు ఒక్కొక్కటి బయటికి వస్తున్నాయని నాన్ షెడ్యూల్ ఏరియాలో భూ సర్వే నిర్వహిస్తే అనేక భూ అక్రమాలు బయటపడతాయని నాయకులు స్పష్టం చేశారు. అనంతగిరి మండల రెవెన్యూ అధికారి ప్రత్యేక చర్యలుచేపట్టి సర్వేకు ఆదేశిస్తే గిరిజన రైతులకు న్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

## గ్రామాల సమగ్ర ప్రగతి కూటమి ప్రభుత్వ ధ్యేయం :

**పితాని వెంకట్**

సుమారు రూ. 15 లక్షల వ్యయంతో సీసీ డ్రైనేజీ నిర్మాణం

గ్రామ సమస్యలను అడిగి తెలుసుకుంటున్న పితాని వెంకట్



**పోడూరు, ( ప్రజా జ్యోతి), – మార్చి–24 :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామాల సమగ్ర ప్రగతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. పోడూరు మండలం కవిటం చిట్టి బత్తుల రామాలయం నుండి ప్రధాన రహదారి వరకు రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గం లో సమస్యల ప్రాధాన్యతను బట్టి అభివృద్ధి పనులు చేపడుతున్న అని అన్నారు. కార్యక్రమంలో కవిటం గ్రామ సర్పంచి చుట్టుగుళ్ల పూర్ణిమ, సొసైటీ అధ్యక్షుడు, ఆచంట ఏఎంసీ ఎక్స్ అఫీషియో మెంబర్ ఊరికి శ్రీనివాసరావు, కవిటం సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుడిమెట్ల నరేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ చింతపల్లి రత్నకుమారి, టిడిపి మండల గ్రామ అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు గొప్పుల అప్పన్న స్వామి, ఆచంట నియోజకవర్గం బీసీ సెల్ కార్యదర్శి బొక్క శ్రీను, నాయకులు గుబ్బల వెంకటేశ్వర్ రావు గ్రామ పెద్దలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు తక్షణమే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి.... CPI

**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 24 (యస్ .భాస్కర్ రిపోర్టర్ ) :** ఈరోజు బనగానపల్లె పట్టణంలో పెట్రోల్ బంక్ సర్కిల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు వందలాదిమంది బాధితులతో ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ కార్యాలయం వద్ద దగ్గర నిరసన చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో నివసిస్తున్న నిరుపేదలకు రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరుపేదలకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇవాళ సిమెంటు ఇటుక ఇసుక కంకర ధరలు ఆకాశం అంటుతున్న వేళ ముడి సరుకులు తీసుకుపోవాలంటే ఇవాళ ప్రభుత్వం తీసుకొచ్చిన విధానం రాయల్టీ విధానం పేద ప్రజలపై భారం పడుతుంది వారి సమస్యలు అడిగినప్పుడు ఇల్లు అద్దెలు కట్టలేక ఇబ్బంది పడుతున్నాం నిత్యావసర ధరలు పెరుగుతున్న వేళ స్కూల్లో ఫీజులు పెరుగుతున్న వేళ ఒక్కరోజు అద్దె కట్టడం లేట్ అయితే నాన్న మాటలు అంటున్నారు ఇంటి యజమానులు ఒక పూట పస్తులున్న సరే ఇంటి అద్దె కట్టాల్సిందే అని ప్రజలు వారి గోడు వెల్లడించడం జరిగింది కావున నియోజకవర్గ శాసనస భ్యులు రోడ్లు భవనాల శాఖ మంత్రి గౌరవ శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారికి నిరుపేదల పక్షాన అపిల్ చేస్తూ పల్లెల్లో పనులు లేక ప స్తువులతో చావలేక బనగానపల్లె పట్టణంలో చిన్న కొట్టు పెట్టుకొని బజ్జీల బండి పెట్టుకొని చిన్న వ్యాపారం పెట్టుకొని పిల్లల చదివించుకుంటూ జీవనం కొనసాగించాలని నమ్ముకుని ఎంతోమంది నిరుపేదలు జీవనం సాగిస్తున్న అలాంటి పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం ఇవ్వాలని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరుపేదలకు స్థలం ఇచ్చి నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని పేదల పక్షాన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రి స్వామి ఏపీ మహిళా సమాఖ్య మండల కార్యదర్శి స్వరూప మండల సమితి సభ్యులు శివ నాగయ్య, సిపిఐ మాల మహానాడు నాగరాజు సిపిఐ నాయకులు సుబ్బయ్య,నారాయణ గంగన్న తెలుగు రాముడు రాళ్ల కొత్తూరు రాధాకృష్ణ దాదాపుగా భారీ సంఖ్యలో బాధిత మహిళలు పాల్గొన్నారు







# చేనేత వస్త్రాల మార్కెటింగ్ కోసమే ఆప్కోలో విలీనం

వైడబ్ల్యుసిఎస్ సొసైటీపై వైసీపీ తప్పుడు ప్రచారాలు

పద్మశ్రీ మాచాని సోమప్ప పేరు ఎక్కడ పోదుబి

– సొసైటీ ఆస్తులకు ఆప్కోకు ఎటువంటి సంబంధం లేదు

– బిమగ్గం గురించి తెలియని వ్యక్తులు కూడా మాట్లాడుతున్నారు.

**ఎమ్మిగనూరు ప్రతినిధి మార్చ్ 24(ప్రజా జ్యోతి) :** కుర్ని కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ చేనేత నాయకులు చేనేత కళాకారులు తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం కోసమే ఆప్కో లో విలీనం చేస్తున్నారని, కేవలం ఎమ్మిగనూరులో కాకుండా రాష్ట్రంలో ఉన్న ఇలాంటి సొసైటీలన్నీటి విలీనం చేస్తున్నారని దీనిపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామార్తి మిన్నప్ప, టీడీపీ చేనేత నాయకులు మాచాని మహేష్, మాచాని శివశంకర్, బండా నరసప్ప, దామా నరసింహులు, కామర్తి మహేష్ లు పేర్కొన్నారు. మంగళవారం వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైడబ్ల్యుసిఎస్ సొసైటీపై వైసీపీ నాయకులు తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మిగనూరు చేనేతలకు మేలు జరిగిందంటే పద్మశ్రీ మాచాని సోమప్ప ఆ తర్వాత మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి, ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి హయాంలోనే అని గుర్తు చేశారు. ఆప్కో ద్వారా చేనేతలు తయారు చేసిన వస్త్రాలు దేశంలో ఎక్కడైనా అమ్మకాలు చేసుకోవచ్చని, అలాగే చేనేతలకు కూలీలు కూడా పెరుగుతాయన్నారు. వైడబ్ల్యుసిఎస్ సొసైటీ పేరు ఎక్కడ పోదని, ఆప్కో ఎమ్మిగనూరు చేనేత సొసైటీగా ఉంటుందని దీన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. సొసైటీలో వేల సంఖ్యలో ఉన్న సభ్యులు వందల్లో వచ్చారని ఆ పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. ఆప్కోలో విలీనం అయితే షేర్ హోల్డర్లు పెంచి, అందరికీ పని కల్పించి సొసైటీ నిలబట్టే విధంగా సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గ పునర్జీవం చేస్తున్నారని తెలిపారు. చేనేత సొసైటీ ఆస్తులకు గాని, లాభాలు నష్టాలకు గాని ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆప్కో కేవలం మార్కెటింగ్ మాత్రమే అని తెలిపారు. వైడబ్ల్యుసిఎస్ మైదానంలో వైసీపీ ప్రభుత్వంలో బంకులు వేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక దాన్ని తొలగించి సొసైటీని యధావిదంగా నిలబెట్టిందని గుర్తు చేశారు. పద్మశ్రీ మాచాని సోమప్ప పేరు ఎక్కడ పోదని స్పష్టం చేశారు. ప్రస్తుతం సొసైటీలో చేనేత వస్త్రాలు కాకుండా పవర్ లూమ్స్ ద్వారా కొందరు లాభాలు పడుతున్నారని విమర్శించారు. వైడబ్ల్యుసిఎస్ అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్నారు. ప్రింటింగ్ ప్రెస్ తప్ప మగ్గం గురించి తెలియని వ్యక్తి వైసీపీ నాయకులు చేనేత మల్లికార్జున అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మాత్రం సహించేది లేదన్నారు. చేనేతలందరూ ఇది గమనించి వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో చేనేత నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి.

యూటీయఫ్ రణ భేరి 3.O నిరాహార దీక్ష శిబిరం డిమాండ్.

**చింతూరు, మార్చి 24: ప్రజాజ్యోతి :** ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఖుఫీ ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఒక రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి యూటీయఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.కిష్టయ్య అధ్యక్షతన వహించారు.. రణ భేరి 3.౦ రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి యూటీయఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి. కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వకాలంలో 11వ పిఆర్ సి అమలుతోబాటు, ఆర్థిక ప్రయోజనాలు అందించడం లో వ్యవహరించిన తీరు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టాలకు గురి కావలిసిన వచ్చిందని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారితే మా కష్టాలు తొలగుతాయని, కొత్త ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలు నెర వేరుస్తుందని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆశించి,నమ్మారని తెలిపారు.ఉద్యోగులకు 12వ పి ఆర్ సి 01.07.2023 నుండి అమలు కావలసి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినా ఇంత వరకు 12వ పి ఆర్ సి కమిటీ కి చైర్మన్ ని నియమించలేదని వాపోయారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ ని రద్దు చేయాలనీ, 29% ఇంటిరిమ్ రిలీఫ్ ఫండ్ ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, బకాయి పడ్డ డీ. ఏ లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.. ఉపాధ్యాయుల రణ భేరి 3.౦ ఒక్క రోజు రిలే నిరాహార దీక్ష కు వైఎస్ఆర్ సీపీ నాయకులు, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు చిచ్చుడి. మురళి, ఎం. పి. పి ఎస్ అమల, చట్టి, చిడుమూరు పంచాయతీ సర్పంచ్ లు, ఎస్. ఎఫ్. ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమర్, సీఐటీయు మండల కార్యదర్శి పి. లక్ష్మణ్ లు వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. చింతూరు తహసీల్దార్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ ఒక రోజు జరిగిన నిరాహార దీక్షలో నాలుగు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. కన్నారావు, కె. శ్రీనివాస్, బి. ముత్తయ్య, సోమరాజు, జగదీష్, యన్. రామకృష్ణ, జిల్లా సహాధ్యక్షులు యస్. నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి యు. వెంకటనారాయణ, వాసు, ప్రసాద్, ప్రభాకర్, బ్రాహ్మయ్య, లలిత, తులసి, గంగాదేవి, బాబు, రాజేంద్ర ప్రసాద్, సుజాత, సత్య, ప్రమీల, ధనలక్ష్మి, భీమయ్య, వివేక్, అరుణ్, చందుశ్రీనివాస్, గౌతమీ, రాంప్రసాద్, వీర్రాజు, పాపారావు, లచ్చి రెడ్డి, మహేతి, శాంతి కుమారి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన గ్రామాల్లో రైతన్న మీకోసం ... అన్నదాత సుఖీభవ



**. చింతూరు మార్చి 24ప్రజాజ్యోతి :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు. నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ బాబు,. రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష భాస్కర్,సూచనల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమం లక్ష్మీపురం, ముకునూరు గ్రామంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ వివరించడం జరిగింది. అనంతరం డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం, అన్నదాత సుఖీభవ కార్యక్రమం లో భాగంగా సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో ప్రధాన కార్యదర్శి మల్లెల్లి వెంకటేశ్వరరావు. వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, క్లస్టర్ ఇంచార్జి ఓబులునేని నరసింహారావు చౌదరి పాల్గొన్నారు.



# ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ ప్రారంభించిన మహమ్మద్ జమాల్ ఖాన్..



**చింతూరు మార్చి 24. ప్రజాజ్యోతి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉజ్వల ఉచిత గ్యాస్ పథకాన్ని మంగళవారం చింతూరు మండల టిడిపి అధ్యక్షులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ మీదగా ప్రారంభించారు. మహిళల వెసులుబాటు కొరకు గృహిణులు ఎదుర్కొంటున్న వంట సమస్యలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఉజ్వల ఉచిత గ్యాస్ పథకాన్ని మహిళలకు అందుబాటులో తీసుకురావడం ఎంతో హర్షించదగిన విషయమని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా తెలిపారు. భారత్ గ్యాస్ పేరుతో ప్రారంభమైన ఉచిత ఉజ్వల గ్యాస్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని దేశంలో చమురు ,గ్యాస్ కొరతలు ఉన్నప్పటికీ అనుకున్న విధంగా మహిళలకు ఉచిత గ్యాస్ అందుబాటులో తేవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి. సాల్మన్ రాజు, నాయకులు ఎండి రియాజ్, పంచాయతీ కార్యదర్శి గుంపెనపల్లి మోహన్ పాల్గొన్నారు.

# హామీల అమలులో "కూటమి" చిత్తశుద్ధేది ?

–పిఆర్సీ అమలు, బకాయిల చెల్లింపులో జాప్యమెందుకు !

–రిలే దీక్షలో యుటిఎఫ్ నేత మాదన విజయ కుమార్, జేఏసీ నేత నరసింహారెడ్డి నిలదీత




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 24 (ప్రజా జ్యోతి) :** కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధి లేదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, ఏపీ జెఎసి బద్వేలు తాలూకా కన్వీనర్ నరసింహారెడ్డి విమర్శించారు. మంగళవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పిఆర్సీని అమలు చేయాలని, ఆర్థిక బకాయిలను తక్షణం చెల్లించాలని, పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం తాలూకా కేంద్రాలలో రిలే దీక్షల కార్యక్రమంలో భాగంగా బద్వేలులోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, ఏపీ జెఎసి బద్వేలు తాలూకా చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు అనేక హామీలనిచ్చిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. అధికారం చేపట్టగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఆర్థిక బకాయిలను రోడ్ మ్యాప్ ప్రకటించి ఆరు నెలలలోగా చెల్లిస్తామని, పెండింగ్ డిఏ లను విడుదల చేస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఆర్భాటంగా హామీలిచ్చారన్నారు. కూటమి నేతల మాటలు నిజమని నమ్మి కూటమి ప్రభుత్వం గద్దెనెక్కడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే ఉద్యోగుల అండదండలతో గద్దెనెక్కిన కూటమి పెద్దలు ఉద్యోగుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు కావస్తున్నదని, కనీసం ప్రభుత్వం పిఆర్సీ కమిషన్ ను నియమించేందుకు ప్రయత్నించడం లేదని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసి ఏడాదిన్నర కాలం కావస్తున్నా పిఆర్సీ చైర్మన్ ను నియమించేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నదని విమర్శించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలలో కేవలం 8500 కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించి, బకాయిలన్నింటినీ చెల్లించామని ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన మిగతా 30 వేల కోట్ల బకాయిల సంగతేంటని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. డిఏలు చెల్లించకపోతే ఉద్యోగులు ఎలా జీవిస్తారని ప్రతిపక్ష హోదాలో అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసిన కూటమి పాలకులు మూడు డీఏల ను పెండింగ్ లో ఉంచిన సంగతి మర్చిపోయారా అని నిలదీశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పాత పెన్షన్ అమలు విధానంపై ఈ రెండేళ్ల కాలంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని పదేపదే ప్రకటించుకుంటున్న కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వంలో, ప్రజలలో భాగమనే విషయాన్ని మరిచిన ట్టున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 12వ పిఆర్సిని ఏర్పాటు చేయడంతో పాటు పిఆర్సీ అమలయ్యే వరకు 29 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, ఆర్థిక బకాయిలతో పాటు పెండింగ్ డిఏలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏప్రిల్ 1, 2 తేదీలలో జిల్లా కేంద్రంలో, ఏప్రిల్ 15 నుండి 19 వరకు రాష్ట్ర కేంద్రంలో రిలే దీక్షలను చేపడతామని, అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే ఏప్రిల్ 28 తేదీ ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించి సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ తాలూకా ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్ర, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బండి జకరయ్యలి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ వైఖరి సరికాదన్నారు. ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ బకాయిల కోసం సంవత్సరాల తరబడి వేచి చూడాల్సి వస్తున్నదన్నారు. సరెండర్ లీవ్ ల బకాయిలు నాలుగేళ్లుగా చెల్లింపులకు నోచుకోలేదని పేర్కొన్నారు. హెల్త్ కార్డు స్కీమ్ అటకెక్కిందని, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు సైతం సకాలంలో చెల్లింపులకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనాలో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియమాకాలు చేపట్టడంలో ప్రభుత్వం అలసత్వం వహించడం తగదన్నారు. మెమో 57ను అమలు చేయడంలో సాగదీత ధోరణి ఎందుకు ఆలంబిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఉద్యోగులు ఆగ్రహిస్తే ఏమవుతుందో చరిత్ర చెబుతుందని, ఇప్పటికైనా పాలకులు తమ వైఖరిని మార్చుకొని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీక్షలకు ఎన్జీవోలు, పెన్షనర్స్ అసోసియేషన్, సిఐటియు, డివైఎఫ్ఐ, డాక్టర్స్ అసోసియేషన్, కెవిపిఎస్, వైద్య, ఆరోగ్య సిబ్బంది సంఘాల నాయకులు దీక్షలకు మద్దతు తెలియజేస్తూ సంఘీభావంగా దీక్షలలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.సుధాకర్, కె.చెన్నయ్య, ఎ.డి.దేవ దత్తం, కె.ప్రసాద్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్, ఎన్జీవో అసోసియేషన్ తాలూకా సెక్రెటరీ జి.శివరామిరెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఎం.పిచ్చయ్య, రామ సుబ్బారెడ్డి, డాక్టర్స్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు రాజేష్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ అసోసియేషన్ నాయకులు వెంగయ్య, యుటిఎఫ్ నాయకులు ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి, ఎం.రామచంద్రయ్య, ఆర్.ఈశ్వరరావు, కొండయ్య, ఎ.లాజరయ్య, బి.ఓబన్న, వై.రామయ్య, ఎ.మేరి జయశీల, ఎస్.మున్నీ, ఉదయ్ కుమార్, ఆర్.రాజా, కె.క్రిష్ణయ్య, పి.వి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యాంత్రీకరణతో అధిక దిగుబడులు సాధ్యం, ఆముదం క్షేత్ర ప్రదర్శన

– డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి



**ఎమ్మిగనూరు ప్రతినిధి మార్చ్ 24(ప్రజా జ్యోతి ):** భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ మరియు ప్రాంతీయ వ వసాయ పరిశోధన స్థానం, పాలెం కెవికె బనవాసి సంయుక్త ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా "యాంత్రీకరణ కొరకు అధిక సాంద్రతలో ఆముదం పంట సాగు" పై క్షేత్ర ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమం గద్వాల్ జిల్లా ఉండవల్లి గ్రామంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా xజ౫-5 ఆముదం సంకర రకాన్ని అధిక సాంద్రత పద్ధతిలో రైతు క్షేత్రంలో విజయవంతంగా సాగు చేసి, రాయలసీమ మరియు తెలంగాణ ప్రాంతాలకు చెందిన ఆముదం సాగుదారులకు ప్రదర్శన ద్వారా సాంకేతికతపై స్పష్టమైన అవగాహన కలిఎంచారు. ఈ కార్యక్రమానికి డా. ఆర్.డి. ప్రసాద్ అధ్యక్షత వహించగా, డా. సురేష్, డా. సెంటిల్వేల్, డా. దురె మురుగన్, డా. రత్నకుమార్ పసాల పాల్గొని ఆముదం పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు అవసరమైన నిర్వహణ పద్ధతులు, యాంత్రీకరణ ప్రయోజనాలు మరియు రైతుల సందేహాలకు సమగ్రంగా సమాధానాలు అందించారు. క్రీడా నుండి హాజరైన డా. శ్రీనివాస్ ఆముదం పంటలో యాంత్రీకరణ యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఖర్చు తగ్గింపు మరియు కార్మిక లోటును అధిగమించడంలో దీనివల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు సహకరించిన అభ్యుదయ రైతు శ్రీ మహాదేవయ్య గారు తమ క్షేత్రంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన అనుభవాలను, లాభాలను రైతు మిత్రులతో పంచుకుంటూ ఈ విధానం ఆచరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా. కె. రాఘవేంద్ర చౌదరి, కార్యక్రమ సమన్వయకర్త కెవికె బనవాసి మాట్లాడుతూ, అధిక సాంద్రత పద్ధతి ద్వారా యాంత్రీకరణను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, దిగుబడులను పెంచుకోవచ్చని, భవిష్యత్తులో రైతులు ఈ సాంకేతికతను విస్తృతంగా స్వీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే డా. సదయ్య మరియు ఇతర నిపుణులు పంట సాగులో అనుసరించాల్సిన మెళకువలు, పోషక నిర్వహణ, పురుగుమందుల వినియోగంపై రైతులకు వివరించారు. అలాగే సాల్వెంట్ ఎక్స్ట్రాక్షన్ ప్రతినిధులు కూడా కార్యక్రమంలో పాల్గొని ఆముదం మార్కెట్ అవకాశాలు మరియు విలువ వృద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాంకేతికతను ఆసక్తిగా పరిశీలించారు.

# అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం.

రూ 2 లక్షల ఆస్తి నష్టం.



**రుద్రవరం మార్చి 24 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని హరినగరం గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున సంభవించిన అగ్ని ప్రమాదంలో గుడిసె దట్టమయింది. గ్రామస్తుల వివరాల మేరకుగ్రామానికి చెందిన భేతి కనకమ్మ ఇంటిలో తెల్లవారుజామున హఠాత్తుగా మంటలు వ్యాపించి గుడిసెపూర్తిగ దగ్ధమైందన్నారు. ఈ ప్రమాదంలో వంట సామాగ్రి, దుస్తులు, ధాన్యం, టీవీ, తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి అన్నారు. ప్రమాదంలో దాదాపు 2 లక్షల దాకా నష్టం వాటిల్లి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఇంటిలో మంటలు వ్యాపించడంతో గ్రామస్తులు సకాలంలో స్పందించి మంటలను ఆర్పి వేశారు. కాలిన గుడిసెను విఆర్ఓ పుల్లయ్య పరిశీలించారు. నష్టం వివరాలను నివేదిక గా తయారుచేసిరెవెన్యూ అధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.

# నేడు ఒమ్మంగిలో శ్రీ రామచంద్ర మూర్తి స్వామి విగ్రహ ప్రతిష్టకు భారీ ఏర్పాట్లు

--ప్రతిష్ట సందర్భంగా భక్తులకు భారీ అన్నదానం



**కాకినాడ జిల్లా మార్చి 24( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో నూతనంగా పునః నిర్మించిన రామాలయంలో శ్రీ శ్రీ శ్రీ రామచంద్ర మూర్తి స్వామి వారి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా రామాలయాన్ని పునః నిర్మించడమే కాకుండా బుధవారం 9:50 నిముషాలకు శ్రీ శ్రీ రామచంద్ర మూర్తి స్వామి వారి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని దర్శనానికి వచ్చే భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివచ్చి రాములోరిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులను కోరారు.

# రాజనగరం గ్రామంలో భక్త చింతామణి నాటక ప్రదర్శన.



**శిరివెళ్ళ మార్చి 24 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధిలోని రాజనగరం గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా 26వ తారీకు రాత్రి 8 గంటలకు భక్త చింతామణి పూర్తి నాటకం ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని పుల్లయ్య చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వెంకట లక్ష్మీ దుర్గ నాట్యమండలి తెనాలి వారిచే ఆంధ్ర ప్రదేశ్ లో అఖండ కీర్తి గడిచిన రంగస్థలం నటి నటులచే గొప్ప ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అంతర్జాతీయ రంగస్థలం నటులు కిసే ఏవి సుబ్బారావు గారి కుమారుడు, దామోదర భాస్కరరావు అభినవ నటులు తెనాలి. చింతామణి శ్రీమతి రత్న శ్రీ ఆంధ్ర నాట్య మయూరి కడప, పూలరంగడు జబర్దస్త్ అప్పారావు సినీ టీవీ ఆర్టిస్ట్ హైదరాబాద్, శ్రీహరి. ఎం సీతారాం క్యారెక్టర్ యాక్టర్ విజయవాడ, గుడివాడ కుమారి చలాకి డాన్సర్ హార్మోనియం సత్య బాబు, డోలక్ వీర్రాజు తదితరులు రాజనగరం గ్రామంలో భక్త చింతామణి నాటక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని పుల్లయ్య చౌదరి తెలిపారు. కావున సిరివెళ్ల మండల పరిసర గ్రామ ప్రాంత ప్రజలందరూ వేలాదిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# వేసవిలో స్వచ్ఛమైన త్రాగునీరు అందించే బాధ్యత అధికారులదే

: ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బుజ్జేశ్వరరావు

ఇన్చార్జి ఎంపీడీవో నాగిరెడ్డి అధ్యక్షతన బుజ్జేశ్వరరావు పర్యవేక్షణలో అధికారులకు శిక్షణ కార్యక్రమం

హాజరైన పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఐకెపి సిబ్బంది



**పోడూరు, ( ప్రజా జ్యోతి ), మార్చి–24 :** వేసవిలో ప్రజలకు పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన తాగునీరు అందించే బాధ్యత అధికారులదేనని పోడూరు మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పి.బుజేశ్వరరావు అధికారులకు సూచించారు. పోడూరు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఐకెపి ప్రతినిధులకు తాగునీరు నాణ్యత పర్యవేక్షణ పై ఒక రోజు అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తాగునీరు ఎద్దడి సమస్య ఎట్టి పరిస్థితుల్లోనూ తేలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువుల ద్వారా శుద్ధిచేసి సరఫరా చేసే విషయంలో మరమ్మతులు తలెత్తితే ప్రత్యామ్నాయ మార్గంగా బోర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు ముందుగానే గుర్తించి సకాలంలో పనులు చేపట్టి స్వచ్ఛమైన తాగునీరు అందించే బాధ్యత పంచాయతీలదేనని, నిర్వహణ విషయంలో సూచనలు మాత్రం చేయాల్సిన బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్లదేనన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో పడాల నాగిరెడ్డి, ఏవో శ్రీనివాసుల రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం.

**దొర్నిపాడు. ప్రజాజ్యోతి మార్చి 24. (టి. అఖిల్ రిపోర్టర్ ) :** క్షయవ్యాధి (ఠీదీ) అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే తీవ్రమైన అంటువ్యాధి, ఇది ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపించే ఈ వ్యాధికి 2 వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రి చెమటలు పట్టడం ముఖ్య లక్షణాలు. దీనికి సకాలంలో మందులు వాడితే.క్షయవ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు లేదా మాట్లాడినప్పుడు వచ్చే తుంపర్ల ద్వారా ఈ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి గాలిలో వ్యాపిస్తుంది దగ్గులో రక్తం పడటం.సాయంత్రం సమయంలో జ్వరశీ.రాత్రిపూట విపరీతమైన చెమటలు.ఆకలి మందగించడం మరియు బరువు తగ్గడం.ఛాతీ నొప్పి మరియు శ్వాస ఆడకపోవడం.ఏదీ ఎక్కువగా ఊపిరితిత్తులపై దాడి చేసినప్పటికీ, ఇది వెన్నెముక, మెదడు మరియు మూత్రపిండాల వంటి ఇతర అవయవాలకు కూడా తక్కువ ఇమ్యూనిటీ ఉన్నవారు, హెచ్ఐవి (ని×ఐ), షుగర్ వ్యాధి ఉన్నవారికి ఈ వ్యాధి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో దొర్నిపాడు పి.హెచ్.సి డాక్టర్. వెంకట శివ. స్టాఫ్ పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం చివరి ఆయికట్టువరకు ఆళ్లగడ్డ తాలూకా రైతులకు నీటిని అందిస్తానని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అమ్మగారు



**ఆళ్లగడ్డ ప్రతినిది ప్రజా జ్యోతి. మార్చి 24 (జ.మదుసుదన్ రెడ్డి రిపోర్టర్ ) :** ఆళ్లగడ్డ నియోజకవర్గం ఏమ్మేల్యే భూమా అఖిల ప్రియ అమ్మ గారు మంగ్లవారం విలేకరులతో మాట్లాడుతు మార్చి చివర ఆఖరి వరకు నీరు అందిస్తామని ఆరోజు మాట ఇవ్వడం జరిగింది, ఈరోజు నిలబెట్టుకోవడం జరిగింది ఆళ్లగడ్డ తాలూకా రైతులకు ఆపద అంటే ముందుగా నిలబడే కుటుంబం అది భూమా కుటుంబమేనని, అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఎక్కడ ఉన్నా సరే రైతులకు అండగా నిలబడే కుటుంబం ఆళ్లగడ్డలో భూమా కుటుంబానికి సాధ్యమని తెలియజేసిన ఐజ, ఔఖూా, మరియు రైతు సంఘాల నాయకులు..దొర్నిపాడు కేసీ కెనాల్ వద్ద ఐజ, ఔఖూా, రైతు సంఘాల నాయకులు మరియు సంబంధిత అధికారులు అందరూ నీటిని పరిశీలించడం జరిగిందని, నీరు పుష్కలంగా పారుతుందని రైతులందరూ ఈ నీటిని ఉపయోగించుకొని పుష్కలంగా పంటలు పండించుకోవాలని, నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నయకులు టిడిపి నాయకులు పాల్గోన్నారు


# నీటి నాణ్యత పై శిక్షణ కార్యక్రమం.




**రుద్రవరం మార్చి 24 ప్రజా జ్యోతి న్యూస్ :** స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో నీటి నాణ్యత – ఎఫ్.టి.కె (ఫీల్డ్ టెస్ట్ కిట్) పై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డివిజనల్ ఇంజనీర్ వినోద్ కుమార్, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, మరియు ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడంలో క్షేత్రస్థాయి సిబ్బంది పాత్రను వివరించారు. కలుషిత నీరు తాగడం వల్ల మానవ శరీరంపై కలిగే దుష్ప్రభావాలను వివరించి, ఫీల్డ్ టెస్ట్ కిట్ ద్వారా పి.హెచ్, ఫ్లోరైడ్, క్లోరైడ్, నైట్రేట్, ఐరన్ వంటి ఎనిమిది రకాల పరీక్షలను ఎలా నిర్వహించాలో ప్రత్యక్షంగా చూపించారు. పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తమ పరిధిలోని గృహాలు, పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో క్రమం తప్పకుండా నీటి పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా క్లోరిన్ శాతం సున్నా పాయింట్ రెండు పి.పి.ఎమ్ కంటే తక్కువగా ఉంటే వెంటనే ఉన్నత స్థాయి ల్యాబ్‌లకు నమూనాలను పంపాలని ఆదేశించారు. ఈ పరీక్షల ఫలితాలను తప్పనిసరిగా డబ్ల్యూ.క్యూ.ఎమ్.ఐ.ఎస్ లేదా ఆర్‌డబ్ల్యూఎస్ వన్ యాప్‌లో నమోదు చేయాలని, గ్రామ స్థాయిలో శిక్షణ పొందిన మహిళల సహకారంతో ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులు సూచించారు.

# పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం

### సర్పంచ్‌ల సన్మానం.. అభివృద్ధి సేవలకు ప్రశంసలు







**కూనవరం , మార్చి 24 (ప్రజాజ్యోతి):** కూనవరం మండల పరిధిలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై మంగళవారం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవో ఆశీర్వాదం, డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి.ఎస్.ఎస్. జగన్నాధరావు, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎం.వి.ఎస్. ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. సర్పంచ్‌లకు ఘన సన్మానం ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో వారిని శాలువాలతో సన్మానించారు. సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి వారికి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో సర్పంచ్‌ల కృషి ప్రశంసనీయం ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీమతి పాయం రంగమ్మ మాట్లాడుతూ, సర్పంచ్‌లు గ్రామపంచాయతీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, వారి సేవలు అందరికీ ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.

# అటవీ సంపదకు 'గండం' అనుమతి లేకుండానే వేల చెట్ల అక్రమ రవాణా!



**( జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి ):** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని దర్భగుడెం బీట్ పరిధిలో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఏఫ్ డి సి) ప్రాంతంలో భారీ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. అనుమతులు లేకుండా మారుజాతి పుల్లను అక్రమంగా నరికి రవాణా చేసిన ఘటనలో గతంలో డి పి యం రెహమాన్‌ను విధుల నుండి తొలగించిన విషయం తెలిసిందే.ఇటీవల రాజమండ్రి స్క్వాడ్ బృందం, స్క్వాడ్ డి ఫ్ ఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 2006 ఏ వి ఎస్ ఆర్ ధర్భగుడెం ప్లాంటేషన్ ప్రాంతంలో సడెన్ తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలలో వేలాది చెట్లు అక్రమంగా నరికివేసి ట్రాక్టర్ల ద్వారా తరలించినట్లు బయటపడింది.ప్రస్తుతం అక్రమంగా నరికిన చెట్ల లెక్కింపు జరుగుతుండగా, దాదాపు 40 ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా జరిగినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడిస్తోంది. అయితే, ఈ భారీ అక్రమంపై పి యం మరియు డి యం స్థాయి అధికారులు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇంత పెద్ద స్థాయిలో అక్రమాలు జరుగుతున్నప్పటికీ, దర్భగుడెం బీట్, సెక్షన్ సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, పర్యావరణ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక ఇది కూడా మరోసారి మసకబారుతుందా అన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.

# నందవరం బిజెపి కార్యలయంలో నాబార్డు అదికారులు సమావేశంలో గురురాజ్ దేశాయ్



**నందవరం మార్చ్ 24(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రం లో నందవరం బిజెపి కార్యలయంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ తో సమావేసం ఏర్పాటుచేసిన నాబార్డ్ అదికారులు ఈ నెల 10 వ తారికున ఆంధ్రజ్యోతిదినపత్రికలో ప్రచురితమైన " స్థలం ఉన్నా మార్కెట్ లేదు " అనే శీర్షిక ఆధారంగా నాబార్డు అదికారులు గతంలోనే బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ తో చరవాణిలో మాట్లాడి విషయం తెలుసుకుని ఆయన ఆహ్వానం మేరకు మండలకేంద్రంలోని బిజెపి కార్యలయంలో నాబార్డు అదికారులు సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాబార్డు కు సంబందించిన ప్రతినిధి దామోదర రెడ్డి మాట్లాడుతు పూర్తిగా బిజెపి కేంద్రప్రభుత్వం అధీనంలో పనిచేస్తున్న నాబర్డ్ సంస్థ మార్కెట్ నిర్మాణానికి 15 లక్షలు నిదులు కేటాయిస్తుందని, గ్రామపంచాయతి ఒకలక్ష డెబ్భై వేలరూపాయలు భరించవలసి వస్తుందని అలాగే కనీసం 20 సెంట్ల స్థలం కూడా గ్రామపంచాయతి ఇవ్వవలసివస్తుందని తెలిపారు.ఈ మర్కెట్ ను నాబార్డు సంస్థ కట్టించి అందులో ఒకచిన్న కార్యాలయాన్ని మరియు ప్రజలకు వాష్రూమ్ లను కూడ ఏర్పాటుచేసి గ్రామపంచాయతికు అలాట్మెంట్ చేస్తుందని వివరించారు.అలాగే దేశంలో అన్నిరాష్ట్రాలలో గ్రామాల అభివృద్ధి పనులకు నాబార్డు సంస్థ ద్వారా పూర్తిగా నూరుశాతం బిజెపి కేంద్రప్రభుత్వం నిదులను ఇస్తుందని రాష్ట్రప్రభుత్వాలు ఈ కార్యక్రమాలకు నాబార్డుకు నిధులు కేటాయించడంలో భాగస్వామ్యం వహించవని తెలియచేశారు.అనంతరం గురురాజ్ దేశాయ్ గారు స్థానిక ఎంపీడీఓ గారితొ చరవాణిలో మాట్లాడి గ్రామపంచాయతి ఆవరణంలో 20 సెంట్ల స్థలాన్ని మార్కెట్ కోసం కేటాయించాలని కోరారు, అందుకు ఎంపీడీఓ గారు సానుకూలంగా స్పందించి నాబార్డు అధికారులసమక్షంలో కొలతలు కూడా తీసుకొవడం జరిగింది.ఈ మార్కెట్ నిర్మాణానికి నిదులు విడుదల చెయ్యడానికి జిల్లా నాబార్డ్ అదికారులు ముంబయిలోని నాబార్డు కేంద్రకార్యాలయానికి త్వరలొనే ప్రతిపాదనలు పంపుతామని అలాగే నిదులు విడుదల కావడానికి కనీసం రెండు నెలలు సమయం పట్టవచ్చని దామోదర రెడ్డి తెలియచేశారు.మార్కెట్ నిర్మాణం జరిగిన తరువాత మార్కెట్ ఎలావుంటుందనే నమూనాలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ కేవలం నందవరంలొనే కాకుండగా నాగాలదిన్నె, హలహర్వి మరియు మిగతా మేజర్ గ్రామపంచాయితీ పరిధిలో కూడా నాబార్డు సంస్థ తరపున స్థానిక మర్కెట్ కొరకు నిదులు కేటాయించాలని అందుకు కేంద్ర బిజెపి నాయకులతొ కూడా మాట్లాడి వారి సహాయంకూడా తీసుకుని మండలంలో నాబార్డ్ సహాయంతో గ్రామ అభివృద్ధి పనులు చెయ్యడానికి కృషిచేస్తానని తెలిపారు.అలాగే మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాబార్డు అదికారులు, బిజెపి నాయకులు మరియు వివిద గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అగ్రగామిగా అన్నవరం గ్రామపంచాయతీ

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి రిపోర్టర్: బి ఎస్ వి ప్రసాద్ :** అన్నవరం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహించిన నుండి ఇప్పటివరకు అన్నవరం గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా అను నేను మరియు పాలకమండలి సహాయంతో అన్నవరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి నా వంతు కృషి నేను చేయడం జరిగింది. 2021 ఎన్నికల లో నేను సర్పంచిగా అన్నవరం గ్రామం లో సుమారు ఐదున్నర కోట్లు రూపాయల అభివృద్ధి ఈ గ్రామంలో జరిగింది. అనేక వీధుల్లో సిసి రోడ్లు మరియు సిసి డ్రైన్లు ఏర్పాటు చేయడం పాటుగా . ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయ ప్రకారం నూతన పంచాయతీగా అన్నవరం గ్రామపంచాయతీ కు అవసరమైనటువంటి నిధులను సమకూర్చడం జరిగింది. అదేవిధంగా నూతన స్మశాన వాటికను మరియు మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం జరిగింది. అన్నవరం గ్రామపంచాయతీ జాతీయ స్థాయి అవార్డుకి ఎంపిక చేయడం కూడా జరిగింది కనుక ఈ గ్రామమును సుబోచిత అభినయ అయినటువంటి ఒక జాతీయస్థాయి కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్నటువంటి మహిళా శిశు సంక్షేమ శాఖ పరా గా అన్నవరం గ్రామపంచాయతీ జాతీయ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ అన్నవరం గ్రామపంచాయతీ తరపున జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో



నడిచేటటువంటి ఫైనాన్స్ కమిషన్ కు సంబంధించి గ్రామ పంచాయతీ తరపున నేను పాల్గొనడానికి ప్రభుత్వం నాకు అవకాశం కల్పించింది తద్వారా అనేకమంది ఐఏఎస్ అధికారులతో కలవడం జరిగింది నిధులు విషయంలో మన జిల్లా కలెక్టర్ కానీ పంచాయతీరాజ్ కమిషనర్ గాని ప్రస్తుత శాసన సభ్యురాలు శ్రీమతి వరపుల సత్య ప్రభా రాజా కానీ మాజీ శాసనసభ్యులు శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ కానీ ఈ గ్రామ పంచాయతీకి నాకు మా పాలకవర్గానికి అనేక రకాలుగా ఉపయోగపడ్డారు. కనుక వారికి ఈ గ్రామ పంచాయతీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈ గ్రామంలో కావలసిన మౌలిక సదుపాయాలను ఇంకా చేయవలసి ఉంది దీనికి ప్రభుత్వం సహకరించాలి పాలకవర్గం సహకరించాలి అప్పుడు ఈ గ్రామం ఇంకా మోడల్ పంచాయతీగా రూపుదిద్దుకోవడానికి అవకాశం ఉంది. ఇప్పుడుఅన్నవరంలో మార్కెట్ పరిస్థితి మీ అందరికీ తెలిసిన విషయమే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పంప కలవ పక్కకు మార్చడం జరిగింది, దానివల్ల కొంతమంది ఇబ్బంది పడినప్పటికీ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి గ్రామ సేవ దృష్టిలో పెట్టుకొని మార్కెట్ ను మార్చడం జరిగింది అదేవిధంగా మీ అందరి సహకారంతో స్మశాన వాటికను ఏర్పాటు చేయుటకు మూడు సంవత్సరాలు దీర్ఘంగా భూమిని సేకరించి కలెక్టర్ దగ్గరకు మరియు ఆర్డిఓ సంబంధిత అధికారుల దగ్గరకు ప్రయాసపడి తిరగడం జరిగింది. నూతన స్మశాన వాటికను ఏర్పాటుకు 30 లక్షల రూపాయలు ఎనర్జి ఎస్ నిధుల నుండి గౌరవ శాసన సభ్యురాలు శ్రీ వరపుల సత్య ప్రభ రాజా గ్రామానికి ఇచ్చారు స్మశాన వాటిక కు సిమెంట్ రోడ్డు నిర్మాణం కూడా చేయడమైనది.ఈ గ్రామ అభివృద్ధికి వివిధ వర్గాల నుండి ప్రజలు సహకరించడం శోచనీయం.

ఆర్య వైశ్యులు కైలాసరథమును ఇవ్వగా స్మశాన వాటిక లో శివుడి విగ్రహ ప్రతిష్టను పసుపులేటి రమేష్ మరియు మాజీ సర్పంచ్ చిట్టెం శ్రీరామచంద్రమూర్తి వారి కుమారులు దహనవాటికను గ్రామమునకు బహూకరించారు. రానున్న రోజుల్లో ఈ గ్రామం ఇంకా అభివృద్ధి పథంలో నడపాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# అసాంఘిక కార్యకలాపాలపై నిఘా..

### ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట!
### డ్రోన్ కెమెరాలతో పోలీసుల తనిఖీలు.. జేసీబీలతో ఇసుక దారులు ధ్వంసం
### పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**ఎటపాక, మార్చి 24 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించబోమని పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాయి. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో డ్రోన్ కెమెరాల సహాయంతో ముమ్మర తనిఖీలు నిర్వహించగా, అక్రమ ఇసుక రవాణా నిరోధానికి కీలక చర్యలు చేపట్టారు. డ్రోన్ నిఘాలో సరిహద్దు గ్రామాలుకన్నాయిగూడెం, పురుషోత్త పట్నం, తునికచెరువు, గుండాల, చోడవరం, చెన్నంపేట, చింతలగూడెం గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్య క్రమాలు జరగకుండా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. కోడిపందాలు, పేకాట వంటి జూద కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో మంగళవారం ఆయా గ్రామాల్లో





డ్రోన్ కెమెరాలను గాల్లోకి పంపి గాలింపు చర్యలు చేపట్టారు. పొలాలు, చెట్ల పొదల చాటున గుట్టుచప్పుడు కాకుండా సాగే అక్రమ కార్యకలాపాలను గుర్తించే ప్రయత్నం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎం. కన్నపరాజు, ఎస్సై జి. అప్పలరాజు హెచ్చరించారు.ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు మరోవైపు మండలంలో యథేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికి రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా రంగంలోకి దిగాయి. అధికారులు పలు ఇసుక ర్యాంపులను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. అక్రమ



రవాణాకు ఉపయోగించే దారులను శాశ్వతంగా మూసివేయాలని నిర్ణయించి, జేసీబీల సహాయంతో ప్రధాన మార్గాల్లో పెద్ద గుంతలు తవ్వించారు. వాహనాలు వెళ్లకుండా దారులను ధ్వంసం చేయడంతో అక్రమ ఇసుక తరలింపుకు చెక్ పెట్టారు. "ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించినా, గ్రామాల్లో జూదం, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా ఉపేక్షించము. ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి ఉండాలి" అని ఎటపాక పోలీస్ శాఖ స్పష్టం చేసింది.

# గేడ్డ పోరంబోకు భూమిమూడు ఎకరాల ఆక్రమణ.

### ఇనపకంచే నిర్మాణం.





**అనంతగిరి మండలం. మార్చి 24. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.:** ప్రభుత్వము. భూములు.గేడ్డ పోరంబోకు భూములు. అమాయక గిరిజనుల భూములు. ఇలా అన్ని రకాల కబ్జాలు జరుగుతున్న తగిన చర్యలు లేవనే చెప్పాలి. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం . బీంపూలు పంచాయతీ. నేరేడు వలస గ్రామానికి ఎదురుగా సర్వే నంబర్లు 107. 108 111. 112. 118. 119 లో ఉన్న సుమారు మూడు ఎకరాల గేడ్డ పోరంబోకు భూమిని భూ వ్యాపారి కబ్జా చేసి ఇనుప కంచె నిర్మాణం చేపట్టడం విశేషం. ఇదిలా ఉండగా సదరు భూ వ్యాపారి చేసిన కబ్జా విషయమై పంచాయతీ వి.ఆ.ర్ఓ సర్వేలు విషయం తెలుసుకొని కంచె తొలగించి భూమిని అప్పగించాలని అనేకమార్లు భూ వ్యాపారి కితెలియపరిచిన నేటి వరకు స్పందించలేదు వ్యాపారి దౌర్జన్యం ఏ విధంగా ఉందో అధికారులు గమనించాలి. నేరే డువలస గ్రామానికి గ్రామకంఠ భూములేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతుంటే వ్యాపారిష్టమొచ్చినట్లు పోరంబోకు భూములు కూడా కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గెడ్డ పోరంబోకు భూమిని గ్రామ కంఠ భూమిగా మలచి గ్రామానికి అప్పగించాలని గిరిజనులు కోరుతున్నారు.

# వరల్డ్ టీబీ డే సందర్భంగా అవగాహన ర్యాలీ

### క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ.. ప్రజల్లో చైతన్యం




**కూనవరం, మార్చి 24 (ప్రజాజ్యోతి):** వరల్డ్ టీబీ డే సందర్భంగా మంగళవారం కుటూరు, కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రాజీవ్, డాక్టర్ శ్రీనివాసమూర్తి నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.టీబీ నిర్మూలనకు అందరి సహకారం అవసరం ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించేందుకు అందరూ ప్రతిజ్ఞ చేశారు. లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలిరెండు వారాలకుపైగా దగ్గు, నీరసం, రాత్రిపూట జ్వరం, బరువు తగ్గడం, దగ్గినప్పుడు కఫం రావడం వంటి లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మందులు పూర్తిగా వాడితేనే నివారణ క్షయ వ్యాధి సోకిన వారు వైద్యుల సూచన మేరకు పూర్తి కాలం మందులు వాడాలని, మధ్యలో ఆపకుండా చికిత్స కొనసాగిస్తే పూర్తిగా నయం అవుతుందని డాక్టర్లు తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో క్షయ వ్యాధిపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు..

# అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి



**గోపవరం మార్చి 24 (ప్రజా జ్యోతి న్యూస్):**ఎన్నికల హామీలు అమలు చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి పడుతుంది బద్వేల్ నియోజకవర్గంలో భూ మాఫియా ను అరికట్టి పేదలకు భూములు పట్టాలివ్వాలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలం తో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం, టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు ఇండ్లు స్వాధీనం, నిరుపేదలకు భూమి పంపిణీ చెయ్యాలి. బాడుగ ఇంట్లో ఉండే పేదవారికి అద్దె చెల్లించలేక చాలా ఇబ్బంది పడుతున్నారు అలాంటి వారికి ఇంటి స్థలం పట్టా ఇవ్వాలి కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలు అమలు చేసే వరకూ పోరాడతామని మంగళ వారం స్థానిక బద్వేలు ఆర్ డి ఓ కార్యాలయం ముట్టడి లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద నుండి భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇండ్లు ఇస్తాం ఇంటి స్థలం ఇస్తాం రేషన్ కార్డు , పెన్షన్ తోపాటు మౌలిక సదుపాయాలైన రోడ్లు కాలువలు వీధిలైట్లు 24 గంటలు త్రాగునీరు అందించి భూమి లేని నిరుపేదలకు సాగు భూమి పంపిణీ చేసి ఆర్థిక రాజకీయ సామాజిక సమానత్వానికి సాధికారతకు పెద్దపీట వేస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ఓట్లు దండుకొని అందలమెక్కగానే ఎన్నికల వాగ్దానాలు పూర్తిగా పక్కకు నెట్టి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడడం పరిపాటిగా మారిందన్నారు. పేదవాడికి జానెడ జాగా ఇవ్వడానికి నిరాకరిస్తున్న పాలక ప్రభుత్వాలు, వారికి వత్తాసు పలికే అధికారులు విలువైన ప్రభుత్వ వంక వాగు చెరువు రస్తా అసైన్డ్ దేవాదాయ ఈనాం వక్ఫ్ అటవీ భూములను యదేచ్చగా ఆక్రమించి అమ్ముకుని సొమ్ము చేసుకునే భూ మాఫియా కొమ్ముకాస్తున్నారు అని, భూమి లేని నిరుపేదలకు భూమి పంపిణీ చేసే అ సైన్మెంట్ కమిటీ పోరాడి సా ధించుకుంటే చట్టాన్ని సమూల మార్పులు చేసి ఫ్రీ హోల్డ్ పేరుతో ఒక్క సారిగా దళితులను భూమికి దూరం చేసే దుస్సాహసానికి ఒ డిగట్టారు అని విమర్శి ంచారు. పారిశ్రామిక అవసరాల పేరుతో, సంస్థల పేరుతో అయిన వారికి ఐదు లక్షల విలువ చేసే ఎకరా భూమిని అర్ధ రూపాయికి కట్టబెట్టడం, ఎక్కడ, ఎవరికి భూమి కావాలన్నా దళితులు,పేదల చేతుల్లో ఉన్న భూములే గుర్తుకు వచ్చే పాలక ప్రభుత్వాలు కు ఎవరున్నా దోపిడీలో సారూప్యత, సమన్వయం, సఖ్యతను చాటే మేక వన్నె పులులను ఎద ుర్కోవాలంటే సామాన్య,పేద, మధ్య తరగతి ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి అన్నారు. ఒకవైపు కేంద్ర ప్రభ ుత్వం అందరికీ ఇల్లు అనే నినాదంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి కనీసం గుణాదికి కూడా సరిపోని 1లక్ష 50వేలు అందిస్తామంటూ, ఇంటి స్థలం, రోడ్లు మౌలిక సదుపాయాల కల్పన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనంటూ ప్రధాన బాధ్యత నుండి తప్పుకుంది. కానీరాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 68,000 ఎకరాల్లో, 17000 కాలనీలు 32లక్షల మందికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 1లక్ష 50 వేల తో పాటు అదనంగా 30 వేలు జోడించి 1లక్షా 80 వేలతో ఒక సెంటు స్థలంలో ఇంటి నిర్మాణానికి 30.75 లక్షల మందికి బలవంతపు రిజిస్ట్రేషన్లు చేయించి ఆరు మాసాల్లో పూర్తి చేయకపోతే రద్దు చేస్తామంటూ హుకుం జారీ చేయడంతో 7.43 లక్షల మంది ఐదు రూపాయలు వడ్డీ రుణాలు తెచ్చి అప్పుల పాలై ఆ ఇంటి నిర్మాణం పూర్తి కాకుండానే అమ్మకానికి పెట్టినవారు, ఒక్క సెంటు స్థలం సరిపోదంటూ 21.76 లక్షల మంది ససేమీరా ఒప్పుకొని వారు, నిర్మాణ వ్యయం పెంచాలన్న వారి ఆలోచనలకు ఆజ్యం పోస్తూ తాను అధికారంలోకి రాగానే పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఆర్థిక సహాయం, భూమి లేని నిరుపేదలకు సాగు భూమి పంపిణీ చేస్తానంటూ నమ్మబలికి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ డొంక తిరుగుడు షరతులతో పేదల నోట్లో మట్టి కొట్టాలని చూస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల్లో అతి ముఖ్యమైన ఇండ్లు ఇంటి స్థలం వాగ్దానం అమలు చేయాలని సిపిఐ చేపట్టిన దశల వారి పోరాటాలకు దిగివచ్చి +.రా.వీం.చీశీ.23 (27-01-2025) విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం దరఖాస్తు చేసుకునేవారు జీవితంలో ఇప్పుడే గాని ఎక్కడ గాని ఇంటి స్థలం పొందినట్లు గాని, ఇంటి పన్ను, కరెంట్ బిల్లు తన పేరు మీద ఉండరాదని చివరకు జగనన్న కాలనీలో ఇంటి పట్టా పొంది ఇండ్లు కట్టుకోకపోయినా ఇంటి స్థలం పొందడానికి అనర్హులంటూ చావు కబురు చల్లగా చెప్పినట్లు చంద్రబాబు ప్రభుత్వం పేద ప్రజల ఆశలపై నీళ్లు చల్లారు అన్నారు.ఇంటి స్థలం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన షరతులు సడలించి గత ప్రభుత్వంలో ఇంటి నిర్మాణం చేపట్టని వారికి, ఇంటి స్థలం తీసుకొని వారికి, ఇంటి స్థలం మంజూరు కాని వారికి ప్రస్తుత ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు కేటాయించి, పెరిగిన సిమెంటు స్టీలు ఇసుక కంకర ఇటుక కూలి ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించాలని, రోజువారి కూలీకి పోయినా పూట గడవక అద్దె చెల్లించలేక అవస్థ పడుతున్న కుటుంబాలకు అద్దె చెల్లింపుకు ప్రభుత్వ ఆర్థిక భరోసా అందించి ఆదుకోవాలని, భూమిలేని గ్రామీణ నిరుపేదలకు సాగు భూమి పంపిణీ చేయాలనీ, టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని, అనుభవం లో ఉన్న తిరుపతి రెడ్డి కాలనీ, భగత్ సింగ్ నగర్, సి ఆర్ నగర్, ఏబీ బర్ధన్ కాలనీ, ఎద్దుల ఈశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు ఇంటిపట్టాలు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం .ఆర్ డి ఓ చంద్రమోహన్ కు వినతిపత్రం ఇచ్చి సమస్యలు వివరించగా అభ్యంతరం లేని సమస్యలన్నీ పరిష్కారానికి కృషి చేస్తానని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు పోతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర,కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్, పి బాల ఓబయ్య, గంగా సురేష్, మస్తాన్, ఇమ్మాన్యుయేల్, పివి రమణ, పడిగే వెంకట రమణ, రవికుమార్, పెంచలయ్య, నాగరాజు, శేషారెడ్డి, కేశవ, సునీల్, ప్రసాద్, విజయమ్మ, వెంకటయ్య, పిరయ్య, సఫా,ఓబులపతి, తదితరులు పాల్గొన్నారు.

## గుట్టు చప్పుడు కాకుండా బ్రహ్మ సాగర్ లో చేపలు విడుదల చేయడంలో అంతర్యమేమిట

### సిపిఐ మండల కార్యదర్శి పెద్దుళ్లపల్లి ప్రభాకర్

### చేపల విడుదలలో జరిగిన భారీ కుంభకోణంపై విచారణ జరగాలి:సిపిఐ

**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి మార్చి 24:** మండల కేంద్రంలోని బ్రహ్మం సాగర్ డ్యాం లో అకస్మాత్తుగా చేప పిల్లలను వదలడం వెనుక అంతర్యం ఏమిటని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్ ప్రశ్నించారు. ఆయన వ ాట ్లాడుతూబ్రహ్మంగారిమఠం మండల కేంద్ర పరిధిలోని బ్రహ్మం సాగర్ లో ప్రభుత్వం ప్రతి సంవత్సరం మత్స్యకారుల జీవన ోపాధి కోసం సబ్సిడీతో లక్షలాది చేప పిల్లలను వదులుతుంది. అయితే నీటిలో వదిలిన చేప పిల్లలు లెక్కలు తేల్చడంలో కష్టం కాబట్టి అధికారులు గుట్టు చప్పుడు కాకుండా తక్కువ చేప పిల్లలు వదులుతూ మిగిలిన చేప పిల్లలను బయట వ్యక్తులకు అమ్మకా లు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మూడు నెలల క్రితం మైదుకూరు శాసనసభ్యులు బ్రహ్మ సాగర్ లో లక్ష చేప పిల్లలను వదిలారు. కానీ ఇంతలోనే గుట్టుచప్పుడు కాక ుండా మత్స్యకార శాఖ అధికారులు కనీసం మత్స్యకారులకు ఎ టువంటి సమాచారం ఇవ్వకుండా చేప పిల్లలను వదలడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో వదిలిన పిల్లలు ఏమయ్యాయి. ఇప్పుడు అకస్మాత్తుగా చేప పిల్లలను వదలాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది.అని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో మైదుకూరు శాసనసభ్యులు ఆధ్వర్యంలో బ్రహ్మ సాగర్ లో వదిలిన లక్ష చేప పిల్లలు




ఏమయ్యాయి. ప్రస్తుతం ఎన్ని చేప పిల్లలు వదిలారు అనీ ఆయన ప్రశ్నించారు. బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో మత్స్యకార శాఖ అధికారులు ఏ రోజు కూడా బ్రహ్మంగారిమఠం లో వారి కార్యాలయంలో ఉన్న పరిస్థితి లేదు. అడిగే వారు లేరు. అంతా మా ఇష్టం. అనే రీతిలో బ్రహ్మంగారిమఠం మండల మత్స్యకార శాఖ అధికారుల వ్యవహార శైలి ఉందని ఆయన ఆరోపించారు. తక్షణమే బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లో గత సంవత్సరము ఎన్ని చేప పిల్లలు వదిలారు. ప్రస్తుతం ఆకస్మాత్తుగా వదలవాల్సిన అవసరం ఏముందని వీటి పైన జిల్లా అధికారులచే విచారణ జరిపితే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని ఆయన డిమాండ్ చేశారు. బ్రహ్మ సాగర్ ద్వారా అదే విధంగా చుట్టూ ఉండే చెరువుల ద్వారా వేలం పాటల పాడిన తర్వాత ఆ యొక్క మత్స్యకారుల లిస్టు ఎవరికి తెలియకుండా గోప్యంగా ఉంచడం అనేది ఎంతవరకు కరెక్ట్ అని ఆయన అన్నారు. ఎంతమంది మత్స్యకారులు టెండర్లు వేశారు. అనేది బహిరంగంగా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. మత్స్యకార శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక వారికి భారీ స్థాయిలో ముడుపులు అందుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. వీటిపైన సమగ్రమైన విచారణ జరిపి మత్స్యకార శాఖ అధికారులపై చర్యలు తీసుకొని, విధులకు సరిగా రానటువంటి మత్స్యకార శాఖ బ్రహ్మంగారిమఠం మండల అధికారులను విధుల నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల వాహనం సీజ్.

### 10 పశువులు స్వాధీనం

### -కేసు నమోదు.

### కాకినాడ జిల్లా

### పిఠాపురం నియోజవర్గం.

**గొల్లప్రోలు,మార్చి 24 .ప్రతినిధి .బోర శివారెడ్డి.:**అక్రమంగా పశువులను కబేళాకు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మంగళవారం బొలేరా వాహనంపై గొల్లప్రోలు పోలీసులు దాడి చేసి 10 పశువులను స్వాధీనం చేసుకున్నారు. స్థానికులు పోలీసులు సమాచారం మేరకు వివరాలు పరిశీలిస్తే ఏజెన్సీ ప్రాంతంలో కొనుగోలు చేసిన పశువులను బొలేరా వాహనంలో కుక్కి గొల్లప్రోలు 216 జాతీయ రహదారి మీదుగా సామర్లకోటలో గల పశు వద శాలకు తరలిస్తుండగా ముందుగా అందిన సమాచారం మేరకు గొల్లప్రోలు ఎస్సై నౌడు రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు స్థానిక టోల్ ప్లాజా వద్ద తనిఖీలు చేపట్టారు.ఈ నేపథ్యంలో కత్తిపూడి నుండి పిఠాపురం వైపుగా వెళుతున్న బొలేరా వాహనాన్ని ఆపేందుకు






ప్రయత్నించగా పోలీసులను గమనించిన డ్రైవర్ వాహనం దిగి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అయితే పోలీసులు డ్రైవర్ ని పట్టుకుని వాహనాన్ని పరిశీలించగా వాహనం వెనుక భాగంలో గల బాడీలో 10 ఎద్దులు ఉన్నట్లు గుర్తించారు.పశు వులను తాళ్లతో బంధించి ఒకదానిపై మరొకటి కట్టి ఉండడంతో పశు వధకు తరలిస్తున్నట్లు రూడీ కావడంతో పశు వుల వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషనుకు తరలించారు.అక్రమ రవాణాకు పాల్పడుతున్న డ్రైవర్ బర్రె రాజేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ తెలిపారు. పట్టుబడిన 10 పశువులను భద్రత నిమిత్తం గో శాలకు తరలిస్తున్నట్లు తెలిపారు.

**ఎదులు అక్రమ రవాణా నిరోధించాలి**

పశువులు అక్రమ రవాణాను నిరోధించాలని భారతీయ జనతా పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు డిమాండ్ చేశారు. పాలిచ్చే మేలు జాతి పశువులను, ఆవులను,ఎద్దులను నిత్యం పశు వద్ద శాలలకు తరలిస్తున్న అధికారులు పెద్దగా స్పందించడం లేదన్నారు.హిందువులు దైవంగా భావించే పశు వులను కబేళాలకు తరలిపోకుండా సంరక్షించాలని కోరారు. పశువుల అక్రమ రవాణా ను అధికారులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు..

## బాపట్లలో పారిశుద్ధ్యంపై కమిషనర్ ప్రత్యేక దృష్టి



**బాపట్ల మార్చి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):**ఈస్టర్ పండుగ నేపథ్యంలో పట్టణంలో పారిశుద్ధ్య, ప్రజారోగ్య పనులను వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. బాపట్ల పురపాలక సంఘ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి మంగళవారం తెల్లవారుజామునే పట్టణంలోని పలు వార్డులను సందర్శించి పారిశుద్ధ్య, డ్రైనేజీ పనుల పురోగతిని పరిశీలించారు. కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ రోడ్‌లో శుభ్రత పనులను తనిఖీ చేసి, చెత్త సేకరణను నిర్లక్ష్యం చేయకుండా ప్రతిరోజూ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను తెలుసుకుని, ప్రజారోగ్య రక్షణలో వారి పాత్ర కీలకమని గుర్తుచేశారు.చెంగల్రాయుడు తోట, బృందావనం శ్మశాన వాటికలను పరిశీలించిన కమిషనర్, ఈస్టర్ పండుగను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెంగల్రాయుడు తోటలో సమాధుల గోడ కూలిపోవడం గమనించి, దానిని త్వరలోనే పునర్నిర్మిస్తామని తెలిపారు. శ్మశాన ప్రాంతాల్లో చెత్త, పొదలు తొలగించి పరిశు భ్ర వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు.జమ్ములపాలెం మెయిన్ రోడ్, రాజీవ్ గాంధీ కాలనీలలో డ్రైనేజీ డీ-సిల్టేషన్ పనులను తనిఖీ చేసి, మురుగు నీరు నిల్వలు లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలానికి ముందే అన్ని డ్రైన్లను పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు.పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా, డ్రైన్లు మూసుకుపోకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు

## పైడిపాకలో పోలీసుల 'పల్లె నిద్ర'

## చట్టాలపై ప్రజలకు అవగాహన





**(?పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి):**ప్రజకు పోలీసు వ్యవస్థను మరింత చేరువ చేసేందుకు, గ్రామాల్లో శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు పోలవరం పోలీసులు మంగళవారం రాత్రి పైడిపాక గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలవరం సీఐ బాల సురేష్, ఎస్సై ఎస్.ఎస్.ఎస్. పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీసులు పలు సూచనలు.
కీలక అంశాలపై అవగాహన కల్పించారు:
**నేర నియంత్రణ:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని సూచించారు.
**సాంకేతికత - భద్రత:** నేరాల అదుపునకు ప్రతి గ్రామంలోనూ సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు.
**సైబర్ నేరాలు:** మారుతున్న కాలానికి అనుగుణంగా జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.
**మహిళా రక్షణ:** గృహ హింస నిరోధక చట్టాలు, మహిళా హెల్ప్ డెస్క్ సేవల గురించి మహిళలకు అవగాహన కల్పించారు.
? ఆవేశాలకు పోవద్దు - పోలీసుల సూచన.
?ఈ సందర్భంగా సీఐ బాల సురేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు ఆవేశాలకు లోనై గొడవలు పడకూడదని, సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఆయన తెలిపారు.
?ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.





**ప్రత్తిపాడు నియోజవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి .ఎస్ .వి ప్రసాద్:**విజయనగరం లో బొత్స గారి నివాసం లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త శాసనమండలి ప్రతిపక్ష నేత శ్రీ బొత్స సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసిన లినరసాపురం పార్లమెంటు పరిశీలకులుడప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులుడఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ,రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్య ప్రకాష్ గారు తదితరులు పాల్గొన్నారు

# మాకొద్దు ఈ పొదుపు సంఘాలు

## పేద మహిళల దోపిడీతో కాసుల దాహం తీర్చుకుంటున్న వెలుగు సీసీలు యానిమేటర్లు

## రాజకీయ అండతోనే యానిమేటర్ల దోపిడి



**గుంతకల్లు మార్చి 24 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రగతి సాధనలో మహిళలదిపై చేయి అంటూ... మహిళలతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమంటూ... మహిళల సాధికారత కోసం కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. అయితే ఆచరణలో ఉంచాల్సిన అధికార యంత్రాంగం పేద ప్రజల రక్తాన్ని పీడించుకుంటూ మహిళ అభివృద్ధిని నాశనం చేస్తూ పేదరికం ని మరింత పేదరికంలోకి తోసుకెళ్తున్నారు. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని వైటి చెరువు గ్రామంలో రెండు వివో సంఘాలు ఉన్నాయి. ఆ గ్రామంలో దాదాపుగా నూటికి పైగా వ్యక్తిగత పొదుపు సంఘాలు ఉన్నయి. ఈ సంఘాలను ఇద్దరు పంచుకున్నారు. 2000 పైగా ఉన్న సభ్యుల నుండి ప్రతి నెల బ్యాంకు లింకేజీ, శ్రీనిధి పేర్లతో వందలకు వందలు గుంజేస్తున్నారు. ఇదేమిటైన ప్రశ్నిస్తే వారిపై యానిమేటర్లు ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారు. శ్రీనిధి, బ్యాంకు లింకేజీ ఖాతాలను వారికి ఇవ్వకుండా స్థానిక గ్రామంలో ఉన్న బ్యాంకు మిత్ర ద్వారానే చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారు. అలా చెల్లించని పక్షంలో వారిపై సూటిపోటి మాటలతో అవమానంగా వ్యవహరించడం సీనియర్ యానిమేటర్ పాత్రగా మారింది. అంతేకాదు తాము తీసుకున్న బ్యాంకు రుణాలు కానీ, శ్రీనిధి డబ్బులు కానీ స్వయంగా మేమే చెల్లిస్తాం అంటూ ఏ ఒక్క మహిళ అయినా మాట్లాడితే..!!? సరే!!? చెల్లించండి.. అక్కడ ఏమైనా జరిగితే మాకు బాధ్యత లేదు. మేం అక్కడ వారితో మాట్లాడం ఇక్కడే కడితే మేము బాధ్యత వహిస్తాం అంటూ అమాయక మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఈ విషయాలు మహిళా సంఘాల సభ్యులకు అవినీతి పట్ల, వారి అభివృద్ధి పట్ల ప్రజా అవగాహన కల్పించాల్సిన సీసీ ఓబులేసు తన వాటా తీసుకొని, నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతుంది. వైటీ చెరువు గ్రామంలోని ఖాద్రి గ్రూపు సంఘం సభ్యులు తమకు అన్యాయం జరిగినట్లు ఆయనకు ఫిర్యాదు చేస్తే..? కార్యాలయానికి రావద్దండి మీ ఊరికి వచ్చి నేను పంచాయతీ చేస్తా అని వారిని దబాయించడంలో అర్థం ఏంటో? అధికారులకే తెలియాలి. ఇప్పటికైనా సామాన్య ప్రజా సమస్యలను పర్యవేక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అవినీతి అధికారులు వారితో కలిసి దందా నడుపుతున్న రాజకీయ పదవులు ఉన్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.

## పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నాం

పశ్చిమాసియా యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఇంధన సంక్షోభం ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందన్నారు. పశ్చిమాసియా యుద్ధంతో ఏర్పడిన పరిస్థితులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రధాని మోదీ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. యుద్ధం వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. పశ్చిమాసియా యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత వరకు తక్కువ ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

వర్తమాన సంక్షోభం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపింది. పశ్చిమాసియాలో జరిగిన నష్టం నుంచి తేరుకోవటానికి ప్రపంచానికి చాలా సమయం పట్టనుంది. భారత్‌పై తక్కువ ప్రభావం ఉండేలా నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాల ప్రభావాలపై యుద్ధప్రాతిపదికన పనిచేస్తోంది. కరోన సమయంలో ఎంపవర్ గ్రూప్‌లను ఏర్పాటు చేసినట్లుగానే ఏడు గ్రూప్‌లను ఏర్పాటు చేశాం. ఈ గ్రూప్‌లు సప్లయి సరఫరా, పెట్రోల్, డీజిల్, ఫర్టిలైజర్, గ్యాస్, ధరల పెరుగుదల అంశాలపై త్వరగా నిర్ణయం తీసుకునేలా పనిచేస్తాయి. ఎరువుల సరఫరాకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంది. ఈ పరీక్షా సమయాన్ని అధిగమించేందుకు రాష్ట్రాల తోడ్పాటు ఎంతో అవసరం. ఈ సంక్షోభ సమయంలో పేదలు, కార్మికులు, వలసదారులపై తీవ్రప్రభావం పడుతుంది. అందువల్ల పీఎం గరీభ్ కల్యాణ్ అన్న యోజన ప్రయోజనం సమయానికి అందించాలి. వలస ప్రజలు పనిచేసే చోటవారి ఇబ్బందులను దూరం చేసేందుకు రాష్ట్రప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ఈ సమయంలో బ్లాక్‌మార్కెటింగ్‌కు పాల్పడేవారు యాక్టివ్ అవుతారు. ఇలాంటి ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. గల్ఫ్ దేశాల్లో యుద్ధం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, దేశంలో ముడిచమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోందని, ఆ దేశాలతో నిరంతరం చర్చలు జరుపుతున్నామని చెప్పారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకొచ్చామని పేర్కొన్నారు.

"పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమై మూడు వారాలకు పైగా గడిచింది. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఇంధన సంక్షోభానికి దారితీసింది. భారతదేశానికి కూడా ఆందోళనకరంగా మారింది. వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నాం. ముడిచమురు, ఎల్‌పీజీని దిగుమతి చేసుకుంటున్నాం. ప్రస్తుతం మనకు సరిపడా నిల్వలు ఉన్నాయి. ముడిచమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు. మన నౌకలు సురక్షితంగా భారత్‌కు చేరేలా జాగ్రత్తలు తీసుకున్నాం. గత 11 ఏళ్లలో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను సుమారు 53 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి పెంచాం. ప్రస్తుతం 65 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ఇంకా గత దశాబ్ద కాలంలో భారత రిఫైనరీ సామర్థ్యం కూడా వేగంగా పెరుగుతోంది. భారత్? వద్ద సరిపడా ముడి చమురు నిల్వలు ఉన్నాయని సభతో పాటు దేశమంతటికి చెబుతున్నాను."

"గల్ఫ్ దేశాల్లో సుమారు కోటి మంది భారతీయులు పనిచేస్తున్నారు. భారతీయుల జీవనోపాధికి రక్షణ కల్పించడం అత్యంత ఆందోళన కలిగించే అంశం. హార్మూజ్ జలసంధిలో అనేక నౌకలు చిక్కుకున్నాయి. నిలిచిపోయిన నౌకల్లో భారతీయ సిబ్బంది చాలామంది చిక్కుకున్నారు. క్లిష్ట సమయంలో అంతా ఒక్కటై చర్చించడం అత్యావశ్యకం. ఎంత క్లిష్టమైన సమస్యకైనా పరిష్కారం ఉంటుంది. సమస్యకు చక్కని పరిష్కారమే కీలక అంశం. శాంతియుత పరిష్కారం వైపు అన్ని పక్షాలను కోరుతున్నాం. అన్ని సమస్యలకు ఏకైక పరిష్కారం చర్చలు, సంప్రదింపులు. యుద్ధం మొదలైన నాటి నుంచి రెండు విడతల్లో పశ్చిమాసియాలోని అనేక దేశాల అధినేతలతో ఫోన్?లో మాట్లాడాను. గల్ఫ్ దేశాలతో పాటు ఇరాన్?, ఇజ్రాయెల్?, అమెరికా దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నాం." అని నరేంద్ర మోదీ తెలిపారు.

# అభివృద్ధిలో బాపట్లను టాప్‌లో నిలపాలి

## : మంత్రి కొలుసు పార్థసారథి

**బాపట్ల మార్చి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** జిల్లాలో అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించి బాపట్లను రాష్ట్రంలో అగ్రస్థానానికి తీసుకెళ్లాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ--సమాచార శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో తలసరి ఆదాయం పెరగడం, వ్యవసాయ వృద్ధి రేటు మెరుగుపడటం సానుకూల సంకేతమని మంత్రి పేర్కొన్నారు. పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగడం, అదనంగా వేలాది ఎకరాలు సాగులోకి రావడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని తెలిపారు. రైతులకు సాంకేతిక అవగాహన పెంచుతూ మామిడి పంటకు కవర్ విధానం, పామాయిల్ వంటి వాణిజ్య పంటలను ప్రోత్సహించాలని సూచించారు. కాల్వల మరమ్మతులు త్వరగా పూర్తి చేసి, మే నెలలో సాగునీటి విడుదలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రూ.13 కోట్లతో ప్రతిపాదించిన పనులను వేగవంతం చేయాలని చెప్పారు.

జొన్న, మొక్కజొన్న పంటలకు కనీస మద్దతు ధర అందేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించిన మంత్రి, 22ఏ నిషేధిత భూముల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జాతీయ రహదారుల అభివృద్ధితో జిల్లాకు కొత్త గుర్తింపు వస్తుందని, ప్రమాదాల నివారణకు బ్లాక్‌స్పాట్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవి కాలంలో తాగునీటి ఇబ్బ ందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవా లని, సమస్య ఉన్న గ్రామాల్లో చేతి పంపులను తక్షణమే మం మ్మతు చేయాలని సూచిం చారు. విద్యార్థులకు సంక్షేమ పథకాల ప్రయో జనాలు అం దేలా చూ డాలని అధికారులకు చెప్పారు .పర్యా టక రంగంపై ప్ర త్యేక దృష్టి పెట్టాలని పే ర్కొ ంటూ సూర్యలంక బీచ్ వద్ద స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు పను ల ను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారులు, బీచ్‌ల అభివృద్ధితో పర్యాటక రంగం వేగంగా అభివృద్ధి చె ందుతుందని తెలిపారు. పరిశ్ర మల స్థాపనలో వ ఌందుచూపుతో చర్యలు తీసుకోవాలని సూచించారు .రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ బాపట్లను గోవా తరహా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అ భిప్రాయపడ్డారు. నిజాంపట్నం వద్ద కోర్టు, షిప్పింగ్ హార్బర్ నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ మాట్లాడుతూ సమగ్ర ప్రణాళికలతో జిల్లా అభివృద్ధి సాధ్యమైందని, తలసరి ఆదాయంలో రాష్ట్ర స్థాయిలో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కుల నిర్మాణం ప్రారంభమైందని చెప్పారు. 22ఏ భూముల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు ఐపీఎస్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాల నివారణకు బ్లాక్‌స్పాట్లను గుర్తించి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు తమ తమ ప్రాంతాల సమస్యలను ప్రస్తావిస్తూ వ్యవసాయం, మత్స్యకార రంగం, తాగునీరు, పర్యాటక అభివృద్ధిపై సూచనలు చేశారు. సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మనది మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయింది

పశ్చిమాసియా సంక్షోభం గురించి ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. మన విదేశాంగ విధానం ప్రధాని మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయిందని దుయ్యబట్టారు. అంతర్జాతీయ స్థాయిలో ఇదొక హాస్యాస్పదమైన అంశంగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ భవన ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక, ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్? మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు పాకిస్థాన్ ఒక మధ్యవర్తిగా ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో రాహుల్, మోదీ సర్కార్?పై విమర్శల వర్షం కురిపించారు. "మన దేశ విదేశాంగ విధానం ప్రధాని మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిపోయింది. దీన్ని అందరూ ఓ యూనివర్సల్ జోక్?లా భావిస్తున్నారు. మోదీ ఏం చేయగలరో, ఏం చేయలేరో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్?నకు కచ్చితంగా తెలుసు. ప్రధాని రాజీపడితే, మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్లే. ఆయన నిన్న పార్లమెంట్?లో ఏమాత్రం సంబంధం లేని ప్రసంగం చేశారు. వాస్తవానికి ఆయన భారత ప్రధానిగా అనిపించాలి. కానీ ప్రస్తుతం ఆయన ఆ పొజిషన్?లో లేరు. దీని వల్ల ప్రజలు బాధపడాల్సి వస్తోంది. 'ఎల్?పీజీ, పెట్రోల్ ధరలు పెరగడం ఆరంభం మాత్రమే, పరిస్థితి కొవిడ్? లాగా ఉంటుందని' మోదీ అంటున్నారు. కానీ కరోనా సమయంలో ఎంత మంది చనిపోయారో, ఎన్ని విషాధాలు జరిగాయో ఆయన మర్చిపోయారు."

**ఆ చర్చలో పాల్గొనలేను!**

కేరళలో తనకు ఒక కార్యక్రమం ఉన్నందున, పశ్చిమాసియా ఉద్రిక్తతలపై బుధవారం జరిగే అఖిలపక్ష సమావేశంలో తాను పాల్గొనలేనని రాహుల్ గాంధీ తెలిపారు. "మమ్మల్ని వారు అఖిలపక్ష సమావేశానికి పిలిచారు. అందులో చర్చ జరగాలి. కానీ వాళ్లు ఒక నిర్మాణాత్మకమైన తప్పు చేశారు. వ్యవస్థను నాశనం చేశారు. దానిని సరిదిద్దలేం. ప్రధాని మోదీ కూడా అది చేయలేరు. నేను మీకు రాతపూర్వకంగా ఒక విషయం చెప్పగలను. మోదీ భారతదేశం గురించి, భారత రైతుల ప్రయోజనాల కోసం పనిచేయరు. ఆయన అమెరికా, ఇజ్రాయెల్? చెప్పిందే చేస్తారు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.



**మనల్ని రక్షించడానికి మోదీ సిద్ధంగా ఉన్నారా?**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావాలు మన దేశంపై పడే అవకాశం ఉందని, అందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పార్లమెంట్?లో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. యుద్ధ ప్రభావం నుంచి తప్పించుకోవడానికి మనం సిద్ధపడాల్సింది పోయి, ఆ బాధ్యతను కేంద్రం బయటివారికి అప్పగించిందని, పదేపదే హెచ్చరికలు చేసినా, తగు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆయన ఎక్స్ వేదికగా ఆరోపించారు. ఎల్?పీజీ సిలిండర్ల నిరంతర సరఫరా, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తమిళులను రక్షించడం, విద్యుత్ కేంద్రాలకు గ్యాస్? సరఫరా కేటాయింపు పరిమితులను పెంచడం మొదలైనవాటిని కోరుతూ మార్చి 11న తాను ప్రధాని మోదీకి ఓ లేఖ రాసిన విషయాన్ని స్టాలిన్ గుర్తు చేశారు.

""పశ్చిమాసియా ఉద్రిక్తతలు మరింత తీవ్రమై, దాని ప్రభావం స్పష్టంగా మనపై పడుతున్న తరుణంలో, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎల్?పీజీ సిలిండర్లు నిరంతరం లభించేలా చేయాలి. గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన తమిళులను రక్షించాలి. విద్యుత్ కేంద్రాలకు గ్యాస్? సరఫరా కేటాయింపులపై ఉన్న పరిమితులను సవరించాలి' అని కోరుతూ నేను మోదీకి లేఖ రాశాను. ఆ మరుసటి రోజే, అంటే మార్చి 12న ప్రతిపక్ష పార్టీలు అన్నీ యుద్ధ ప్రభావాన్ని గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తూ నిరసన చేపట్టాయి. అయినప్పటికీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో మార్చి 14న తమిళనాడు ప్రభుత్వం స్వయంగా ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి, సహాయక చర్యలను ప్రకటించింది" అని స్టాలిన్ పేర్కొన్నారు.

# ఒకే దేశం, ఒకే చట్టం

గుజరాత్ శాసనసభ ఉమ్మడి పౌరస్మృతి (ఖజజ) బిల్లు, 2026ను మంగళవారం ఆమోదించింది. దీంతో దేశంలో యూసీసీ బిల్లును ఆమోదించిన రెండో రాష్ట్రంగా గుజరాత్ నిలిచింది. 2024 ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ సర్కార్ మొదటసారిగా ఈ బిల్లును ఆమోదించింది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి అమలులో ఉంది. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మంగళవారం యూనిఫాం సివిల్ కోడ్ బిల్లు-2026ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీ యూసీసీ అమలుపై తుది నివేదికను సమర్పించిన వారం రోజుల తర్వాత ఈ బిల్లును అసెంబ్లీ ముందుకు తీసుకురావడం గమనార్హం. గుజరాత్ అసెంబ్లీలో ఈ ఉమ్మడి పౌరస్మృతి బిల్లుపై చర్చించి, అనంతరం ఓటింగ్ నిర్వహించారు. "ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు జరిగాయి. అదే సంప్రదాయాన్ని కొనసాగించేందుకు గుజరాత్‌లో యూసీసీ బిల్లును ప్రవేశపెట్టాం. మతాలు వేర్వేరుగా ఉండవచ్చు. కానీ సత్యం ఒక్కటే. న్యాయం ఒక్కటే. స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాల తర్వాత, దేశంలో ఏకీకృత చట్టాన్ని తీసుకురావడానికి ఒక ప్రయత్నం జరిగింది. ఈ బిల్లు గుజరాత్ పౌరుల ఆకాంక్షలను, సమగ్రతను అనుసంధానించే ఒక గొప్ప ముందడుగు. వివిధ మతాలకు, వర్గాలకు వేర్వేరు నియమాలు ఉండకూడదు. రాజ్యాంగం అందరికీ సమానంగా వర్తించినట్లే, ఈ చట్టం కూడా అందరికీ సమానంగా వర్తిస్తుంది."

మతంతో సంబంధం లేకుండా!



ఉమ్మడి పౌరస్మృతి బిల్లు కనుక ఆమోదం పొందితే, మతంతో సంబంధం లేకుండా వివాహం, విడాకులు, వారసత్వం, సహజీవన సంబంధాలు నియంత్రించడానికి ఒక ఉమ్మడి చట్టం అమల్లోకి తీసుకురావచ్చు. మరీ ముఖ్యంగా ఇది సహజీవన సంబంధాలను నమోదు చేసుకోవడానికి, అలాగే అధికారిక ప్రకటన చేసి, వాటిని రద్దు చేసుకోవడానికి వీలుకల్పిస్తుంది. వాస్తవానికి ఈ బిల్లు బహుభార్యత్వాన్ని నిషేధిస్తుంది. వివాహ సమయంలో వధూవరులు ఇద్దరికీ బతికి ఉన్న జీవిత భాగస్వామి లేకపోతేనే, ఆ పెళ్లి చట్టం ప్రకారం చెల్లుబాటు అవుతుంది.

ఇది ఎవరెవరికి వర్తిస్తుంది?

ఈ ఉమ్మడి పౌరస్మృతి బిల్లు కనుక ఆమోదం పొందితే, అది గుజరాత్? రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుంది. అంతేకాదు రాష్ట్రం వెలుపల నివసించే గుజరాతీలు కూడా దీని పరిధిలోకి వస్తారు. కానీ, ఇది షెడ్యూల్డ్ తెగలకు, రాజ్యాంగం ప్రకారం, సంప్రదాయ హక్కులకు రక్షణ కలిగి ఉన్న కొన్ని సమూహాలకు వర్తించదు.

**బిల్లులో ఏముంది?**

ఈ బిల్లు వివాహం, విడాకులు, కుటుంబ సంబంధిత విషయాల్లో ముఖ్యమైన మార్పులను తీసుకువస్తుంది.

ఇది వివాహ నమోదుతో పాటు, సహజీవనం చేసేవారి వివరాలను నమోదుచేయడం తప్పనిసరి చేస్తుంది. నమోదు చేసుకోని వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

బలవంతపు పెళ్లి విషయంలో 7 ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు.

7 రోజుల్లోపు వివాహం, విడాకుల వివరాలు నమోదు చేయకపోతే రూ.10వేలు జరిమానా విధిస్తారు.

కోర్టు వెలుపల తీసుకున్న విడాకులు చెల్లవు. ఒక వేళ అలా చేస్తే 3 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం.


సహజీవన సంబంధాలకు చట్టపరమైన రక్షణ కల్పించేందుకు, సెక్షన్? 384 కింద వాటి నమోదు తప్పనిసరి చేయనున్నారు.

మహిళల గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని, తండ్రి ఆస్తిలో కుమార్తెలకు కూడా, కొడుకుతో సమానమైన హక్కులు లభిస్తాయి.

నికాహ్? హలాల్ లాంటి అమానవీయ పద్ధతులకు ముగింపు పలకనున్నారు.

విమర్శలు ఈ యూసీసీ బిల్లు వల్ల గిరిజనులకు హాని కలుగుతుందని విపక్షాలు చేస్తున్న విమర్శలను ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తోసిపుచ్చారు. అయినప్పటికీ ఈ బిల్లుపై ఆ రాష్ట్రంలో రాజకీయ దుమారు చెలరేగుతోంది.


## 'దీవాన' మ్యూజికల్ జర్నీ స్టార్ట్...



'శుభం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'దీవాన'. ఈ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.ఇప్పుడు తాజాగా మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. 'సంగీత ప్రయాణం ఇక్కడే మొదలవుతుంది.. ప్రేమ తొలి స్వరాలు మీ హృదయాన్ని తాకనివ్వండి.. దీవాన నుంచి ఫస్ట్ సింగిల్ 'ఇది ప్రేమ' మార్చి 24న విడుదల కాబోతున్నది' అని ప్రకటించారు. కాగా.. ఈ చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్‌పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి రూపొందిస్తున్న 'దీవాన' సినిమాను గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఇటీవల వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ సినిమా స్టోరీ పోస్టర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ రాగా.. ఇంటెన్స్ లవ్ స్టోరీగా వస్తున్న 'దీవాన' హర్షిత్ రెడ్డి కెరీర్‌లో మరో గుర్తుండిపోయే సినిమా కానుంది.

# నీలా ఎవరూ ఉండలేరు!

అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా సైంటిఫిక్ ఫాంటసీ చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. నాలుగైదు నెలల్లో ఈ సినిమా షూటింగ్ పూర్తి కానున్నట్లు సమాచారం. ఇప్పటికే దాదాపు 50 శాతానికిపైగా చిత్రీకరణ పూర్తయినప్పటికీ ఈ సినిమా తాలూకు ఎలాంటి ప్రచార చిత్రం బయటకు రాలేదు. దాంతో ఈ సినిమా టైటిల్ గురించి, బన్నీ పాత్ర గురించి సోషల్‌మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతున్నది.వీశీజఱవం ఈ సినిమాలో అల్లు అర్జున్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారని కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నది. తాజాగా దానికి బలం చేకూర్చేలా దర్శకుడు అట్లీ సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. సింహం ముఖాన్ని రెండు భిన్న రంగుల్లో చూపిస్తూ ఆయన షేర్ చేసిన ఫొటో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఇది అల్లు అర్జున్ డ్యూయల్ రోల్ గురించి ఇచ్చిన హింట్ అని అభిమానులు భావిస్తున్నారు. ఈ పోస్టర్‌కు 'నీలా ఎవరూ ఉండరు. అదే నీ శక్తి' అంటూ క్యాప్షన్‌ను జోడించారు దర్శకుడు అట్లీ. ఈ క్యాప్షన్ సైతం సినిమా కథపై మరింత ఆసక్తిని పెంచేలా ఉంది. రెండు సమాంతర ప్రపంచాల నేపథ్య కథాంశంతో భారీ గ్రాఫిక్స్ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టిన రోజైన ఏప్రిల్ 8న ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.



## 'గాయపడ్డ సింహం'నికి కండిషన్స్ అప్లై

డిఫరెంట్ కంటెంట్‌తో ఎంటర్‌టైన్ చేస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్- డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి 'గాయపడ్డ సింహం'తో అలరించబోతున్నారు.ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ నిర్మిస్తుండగా.. మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్‌లో రిలీజ్ కానున్నట్లు ప్రకటించారు చిత్ర బృందం. దిల్ రాజు థియేట్రికల్ హక్కులను కొనుగోలు చేసి, ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ..'ఈ సినిమా టీజర్ చాలా నచ్చింది. తర్వాత కాన్సెప్ట్ కూడా చెప్పారు. నాకు చాలా నచ్చింది. దీంతో ఈ సినిమాని ప్రపంచవ్యాప్తంగా మేము రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చాం.టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాని మా ఎస్విసి ద్వారా వరల్డ్ వైడ్ రిలీజ్ చేయబోతున్నాం. మే 1న ఈ సినిమా రిలీజ్ అవుతుందని అనౌన్స్ చేశాం. అయితే దానికి కూడా కండిషన్స్ అప్లై. ఎందుకంటే ఏప్రిల్ 30కి పెద్ది సినిమా ఆల్రెడీ అనౌన్స్ అయింది. ఆ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ ఉంటుంది. ఒకవేళ పెద్ది రిలీజ్ అయితే ఈ సినిమా పోస్ట్‌పోన్ అవుతుంది. మళ్ళీ మార్చుకునే వెసులుబాటు ఉంటుంది. అవసరమనుకుంటే ఒక వారం రోజులు వెనక్కి జరుపుకునే అవకాశం కూడా ఉంటుంది' అని తెలిపారు.






## ప్రత్యేక అతిథులతో ఫస్ట్ టైమ్ అడివి శేష్ డ్యాన్స్


బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ ఇప్పుడు కొత్త అవతార్‌లో డెకాయిట్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇందులో శేష్ తొలిసారిగా మాస్, రగ్గడ్ పాత్రలో కనిపించనున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నారు. షానియల్ డియో ఈ సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో కొనసాగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, అలాగే మొదటి సాంగ్ 'రుబారు'.. అన్నీ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన పొందుతూ సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పాయి. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. డెకాయిట్ సెకండ్ సింగిల్ 'చిచ్చుబుడ్డి' మార్చి 28న రిలీజ్ కానుంది. ఇది అదిరిపోయే డాన్సింగ్ నెంబరు. ఈ పాట కోసం చార్ట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. ఈ సాంగ్లో అడివి శేష్ డాన్సింగ్ మూమెంట్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా ఉండబోతుందని తెలిపారు. ఈ మూవీని ట్రూ బైలింగ్వల్ ప్రాజెక్ట్‌గా తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి రూపొందిస్తున్నారు. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదలకు కానుంది.




## ఒక్క గెటప్ కోసం 83 లుక్స్?

కొత్త దర్శకులతో పనిచేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు సూపర్‌స్టార్ రజనీకాంత్. ప్రస్తుతం ఆయన 'జైలర్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. నెల్సన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం ఆగస్ట్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఆ తర్వాత కమల్‌హాసన్ నిర్మాణ సంస్థలో కమల్‌తో కలిసి మల్టీస్టారర్ చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు తలైవా. దీనితోపాటు శివకార్తికేయన్ 'డాన్'ఫేం శిబి చక్రవర్తి దర్శకత్వంలో కూడా రజనీకాంత్ ఓ సినిమా చేయనున్నారు.వీశీజఱవం ఈ రెండు సినిమాలూ ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ దశలో ఉన్నాయి. అయితే.. దర్శకుడు సిబిచక్రవర్తి మాత్రం కాస్త స్పీడ్ మీదే ఉన్నాడు. 'జైలర్ 2' షూట్ పూర్తవ్వగానే.. తన సినిమాను పట్టాలెక్కించాలనే కృతనిశ్చయంతో ఉన్నారాయన. తాను చేయబోయే సినిమాలో రజనీకాంత్ గెటప్ చాలా కీలకం. అందుకే.. ఆ గెటప్ కోసం 83 లుక్స్‌ని డిజైన్ చేయించారట శిబిచక్రవర్తి. వాటిలో మూడు ఫైనల్ చేసి, ఆ మూడింటినీ రజనీకాంత్‌కు ప్రజెంట్ చేశారట. వాటిలో ఒకదాన్ని రజనీ ఫైనల్ చేయాలి. ఒక స్టార్ కోసం ఇంత విస్తృత స్థాయిలో లుక్ ఎక్స్‌పెరిమెంటేషన్ జరగడం భారతీయ సినీ చరిత్రలోనే అరుదైన విషయంగా చెప్పుకుంటున్నారు. దీనిపై తలైవా అభిమానుల్లో మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 75ఏండ్ల రజనీపై ఇలాంటి ప్రయోగాలు కరెక్ట్ కాదంటూ కొందరు ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

## ఇంద్రగంటి దర్శకత్వంలో రోషన్?



టాలీవుడ్ యువ నటుడు రోషన్ మేక వరుస సినిమాలను ఓకే చేస్తూ జెట్ స్పీడ్‌లో ముందుకు వెళ్తున్నాడు. కొంతకాలం క్రితమే ఈయన నటించిన 'ఛాంపియన్' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.అయితే ఈ సినిమా ప్రేక్షకులను అలరించడంలో విఫలం అయింది. ఇప్పటికే రోషన్, శైలేష్ కొలను దర్శకత్వంలో ఓ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. తాజాగా మరో లవ్ స్టోరీకి కూడా ఈ యువ నటుడు ఓకే చెప్పినట్లు సమాచారం. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో రోషన్ ఓ సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,